
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 07, మే 2025 16 పేజీలు

# ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

8లో...





# సంస్థాగతంపై బిజెపి దృష్టి



2 లో..

- కొనసాగుతున్న సమావేశాలు
- కుల గణనపై విస్తృత ప్రచారానికి నిర్ణయం
- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి
- గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం
- మే 15 లోపు ఎన్నికల పూర్తికి కసరత్తు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

గ్రామస్థాయిలో పార్టీ బలోపేతంపై బిజెపి అధిష్టానం దృష్టి సారించింది. పట్టణ ప్రాంతాల్లో పుంజుకున్న బిజెపి గ్రామీణ ప్రాంతాల్లో బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టింది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వరుస ఎన్నికలు జరగనున్నందున పార్టీ సంస్థాగత ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. మండల కమిటీల ఎన్నికలను ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా బిజెపి నిర్వహిస్తుంది. ఈనెల 15 లోపు పూర్తి గావించాలని పార్టీ అధిష్టానం సూచించిన నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికపై మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి మండల కమిటీల ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ మేరకు బాధ్యులను నియమించారు. ప్రతి మండలంలో అధ్యక్షుడు తో పాటు 45 మంది సభ్యులు ఉంటారు. ఇందులో పదాధికారులు కూడా ఉండే విధంగా ఎన్నికలు నిర్వహిస్తారు.

# పండుటాకులైన ఎదురుచూపులు

భువనగిరి, ప్రభాతవార్త :

ప్రజాప్రభుత్వం ఏర్పడి నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగాలను కల్పించామని పలు వేదికలపై ఊదరగొడుతున్న నామిని వీఆర్ఏల క్రమబద్ధీకరణ పట్ల చిన్నచూపు చూస్తుంది. 61 యేండ్ల పైబడిన వీఆర్ఏ వారసులను వారి విద్యార్హతకు తగినట్టుగా రెగ్యులరైజ్ చేస్తామని జారీ చేసిన ఉత్తర్వులు ముచ్చటగా మూడేండ్లు గడిచిపోతున్నా నేటికి మోక్షం లభించడం లేదు. ప్రస్తుతం వీఆర్ఏలుగా పనిచేస్తున్న వయస్సు పైబడి కూటికి కరువై కంటి చూపు చూడలేక కాళ్ళు నడవలేక కాటికి దగ్గరవుతున్న పరిస్థితుల్లో వారసులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామన్న హామీ నెరవేరక ఆందోళన చెందుతున్నారు. కనీసం తాము బతికి ఉన్నప్పుడే ఉద్యోగ నియామకపత్రాలు చూస్తామనే సందేహం వారిని తొలుస్తుంది.



2 లో..

- వారసులకు నేటికి అందని ఉత్తర్వులు
- క్రమబద్ధీకరణ చేయాలని వేడుకోలు
- ఇంకెన్నాళ్ళంటూ వాపోతున్న నామిని వీఆర్ఏలు
- రెగ్యులరైజ్ కోసం డిమాండ్ చేస్తున్న సంఘాలు
- ప్రభుత్వ ప్రకటనపై ఆశగా ఎదురుచూపులు

2 లో..

# లెక్క తేలింది

పెరిగిన రాజకీయ జోక్యం

- నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు
- ప్రహసనంగా ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక..
- అర్హులకు చోటు ప్రశ్నార్థకం
- జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదానికి సిద్ధమవుతున్న ప్రతిపాదనలు
- నేడు మాపో లబ్ధిదారుల గుర్తింపుకు సిగ్నల్
- ఆశతో ఎదురు చూస్తున్న అర్హులైన పేదలు

భువనగిరి ,మే 6 ప్రభాతవార్త :

ఇందిరమ్మ ఇళ్ల మంజూరి లబ్ధిదారుల లెక్క యాదాద్రి భువనగిరి జిల్లాలో తేలింది. జిల్లావ్యాప్తంగా 17 మండలాల పరిధిలో 9596 ఇండ్లకు ఎమ్మెల్యేలు ఆమోదం తెలపగా అందులో 762 మంది లబ్ధి దారులను పైలెట్ గ్రామాల కింద ఎంపికైన 17 గ్రామాల్లోని లబ్ధిదారులకు కేటాయించగా మిగిలిన 8195 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించగా మరో 541 మంది లబ్ధిదారులను అనర్హులుగా తేల్చారు.ఇందిరమ్మ ఇళ్ల పథకానికిలబ్ధిదారులు గుర్తింపు ప్రక్రియ ప్రహసనంగా తయారైంది. ఇందులో రాజకీయ జోక్యం పెరిగిపోవడంతో అర్హులైన నిరుపేదలను లబ్ధిదారులుగా ఎంపికచేయడం ప్రశ్నార్థకంగా మారింది.



2 లో..

# రైతులు పండిచిన ప్రతి గింజని కొంటాం



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాలియా,

గుర్రంపూడ్ ప్రభాతవార్త, మే 6:

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొంటామని, రబీ ధాన్యం కొనుగోలు లో భాగంగా ఇప్పటి వరకు నల్గొండ జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, నిజామాబాద్ తర్వాత అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసిన జిల్లాలలో నల్గొండ రెండవదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు మండలం కొప్పోలు, గుర్రంపోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# భూసమస్యల పరిష్కారానికే భూభారతి



అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి

16లో...

ఆత్మకూరు(ఎం) మే 6 ప్రభాతవార్త:

భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం తీసుకువచ్చిందని అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ఆత్మకూరు(ఎం) మండలాన్ని ఎంపిక చేసిన నేపథ్యంలో మంగళవారం మండలంలోని రహీంఖాన్ పేట, రాఘవాపురం గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు.

# సంస్థాగతంపై బీజేపి దృష్టి

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

గ్రామస్థాయిలో పార్టీ బలోపేతంపై బిజెపి అధిష్టానం దృష్టి సారించింది. పట్టణ ప్రాంతాల్లో పుంజుకున్న బిజెపి గ్రామీణ ప్రాంతాల్లో బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టింది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వరుస ఎన్నికలు జరగనున్నందున పార్టీ సంస్థా గత ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. మండల కమిటీల ఎన్నికలను ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా బిజెపి నిర్వహిస్తుంది. ఈనెల 15 లోపు పూర్తి గావించాలని పార్టీ అధిష్టానం సూచించిన నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికపై మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి మండల కమిటీల ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ మేరకు బాధ్యులను నియమించారు. ప్రతి మండలంలో అధ్యక్షుడు తో పాటు 45 మంది సభ్యులు ఉంటారు. ఇందులో పదాధికారులు కూడా ఉండే విధంగా ఎన్నికలు నిర్వహిస్తారు. మండల పదాధికారులలో ఒకరు అధ్యక్షులు తోపాటు మరో పదకొండు మంది ఉంటారు. ఉపాధ్యక్షులు నలుగురు, కార్యదర్శులు నలుగురు, ప్రధాన కార్యదర్శులు ఇద్దరు, ఒక కోశాధికారి ఇందులో ఉంటారు. మండల కమిటీ, పదాధికారులలో మహిళలకు, బీసీలకు, ఎస్సీ, ఎస్ టి లకు ప్రాధాన్యత కల్పిస్తారు. అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ ఎన్నికలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈనెల 15 లోపు కమిటీలకు ఒక రూపం తీసుకొచ్చి రాష్ట్రస్థాయి పార్టీ అధిష్టానానికి నివేదికలను పంపాల్సి ఉంటుంది. సమావేశాల్లో చర్చించి సమస్యలకు తావు లేకుండా సమన్వయంతో కమిటీలను ఎన్నిక చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ పరమైన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ముందుకు సాగుతున్న పార్టీ విధేయులకు కమిటీల్లో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నవారు ఎంతోమంది ఉన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలో కమిటీల్లో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. అన్ని కోణాల్లో పరిశీలన చేసిన అనంతరం కమిటీలను ఎన్నిక చేసి నివేదికలను రాష్ట్ర పార్టీ అధిష్టానానికి ఈ నెల 15న సమర్పించనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇంతకుముందే పూర్తి చేసిన కమిటీల జోలికి వెళ్లడం లేదు. నల్లగొండ జిల్లాలో 32మండలాలు, సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామాలు, నల్గొండ జిల్లాలో 868 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 417 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం అయితే జిల్లా, రాష్ట్రస్థాయిలో పుంజుకుంటుందని ఉద్దేశంతో కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రచార కార్యక్రమాలకు తెర లేపుతున్నారు. కేంద్ర ప్రభుత్వము కుల గణన, జన గణన చేసేందుకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటిసారిగా జన గణ న తోపాటు కుల గణన కూడా చేస్తుండడంతో ఈ విషయాన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు అధిష్టానం ఆదేశించింది. బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ మేరకు రాష్ట్రాల అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామాల్లో ప్రజలందరికీ తెలియజేసేలా ప్రచారం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాలు ప్రచారం చేయడంలో వెనుకబాటు అవుతుందని భావించిన అధిష్టానము దూరదృష్టతో ఆలోచించి పథకాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ జాతీయ అధిష్టానము నిర్ణయించింది. జన గణనతో పాటు కుల గణన విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని కూడా తిప్పి కొట్టాలని బిజెపి పార్టీ అగ్రనాయకత్వం సూచించింది. విపక్షాలు లబ్ధి పొందేందుకు చేస్తున్న ప్రయత్నాలను గండి కొట్టాలని ఉద్దేశంతో బిజెపి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. గ్రామస్థాయి నుండి ఈ ప్రచారాలకు అడ్డు కూడా వేయాలని బిజెపి భావిస్తూ గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి సంస్థ గతంగా ముందుకు సాగుతుంది. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా ప్రజలకు వివరించేందుకు బిజెపి కమిటీలు సమాయత్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ జేఏసీ నాయకులతో మాట్లాడిన అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రయత్నిస్తున్నారు. ఉద్యోగుల జేఏసీ సమస్యలు ప్రస్తుతము పరిష్కరించలేమని ఆర్థిక సమస్యలు ఉన్నాయని రూపాయి కూడా అప్పు పుట్టని పరిస్థితి నెలకొందని ముఖ్యమంత్రి పేర్కొన్న విషయాలను ప్రజల్లో చర్చకు తెచ్చేందుకు బిజెపి శ్రేణులు కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము అసమర్థ పాలనకు నిదర్శనమని తెలియజేసేందుకు సిద్ధమవుతున్నారు. బిజెపి పక్కా వ్యూహంతో ముందుకు సాగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసి జరగబోయే గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ తదితర ఎన్నికల్లో అధిపత్యాన్ని నిలుపుకునేందుకు కృషి చేస్తూనే మరోవైపు వచ్చే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తెచ్చే విధంగా ప్రణాళిక బద్ధంగా బిజెపి అధిష్టానం అడుగులు వేస్తుంది. 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగిన నేపథ్యంలో తిరిగి 2028 లో జరిగే ఎన్నికల్లో మరింత ఓటింగ్ శాతం పెంచుకోవడంతో పాటు పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ శ్రేణులు చురుకుగా మండల కమిటీల ఎన్నికల్లో పాల్గొంటున్నారు.

# రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొంటాం:

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాలియా,

**గుర్రంపూడ్ ప్రభాతవార్త, మే 6:**

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొంటామని, రబీ ధాన్యం కొనుగోలు లో భాగంగా ఇప్పటి వరకు నల్గొండ జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, నిజామాబాద్ తర్వాత అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసిన జిల్లాలలో నల్గొండ రెండవదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు మండలం కొప్పోలు, గుర్రంపోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షం వచ్చినప్పటికి రైతులు ఎలాంటి ఇబ్బంది పడాల్సి న అవసరం లేదని, వారం రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోలును పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇక్కడ లారీల సమస్య ఉత్పన్నమైందని తెలుసుకొని తక్షణమే ఈ రెండు కేంద్రాలకు వెళ్లి సమస్య పై అక్కడి రైతులు, స్థానికులతో మాట్లాడారు. లారీల సమస్య లేకుండా లారీలను ఎప్పటికప్పుడు పంపించే ఏర్పాటు చేస్తామని అన్నారు. ఒకే మిల్లుకు నాలుగైదు లారీలు పంపించకుండా ఆ పరిధిలో ఉన్న అన్ని మిల్లులకు ఒక్కో లారీ పంపించాలని, అప్పుడే ధాన్యాన్ని వెంట వెంటనే దించుకోవడం కొనుగోలు కేంద్రాల నుండి పంపించడం సులభం అవుతుందని, లేదంటే ఒకే మిల్లుకు పంపించినట్లయితే దిగుమతి చేసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. ఒకవేళ కేటాయించిన లారీలు సరిపోకపోతే అదనంగా స్థానికంగా లారీలను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ శ్రీనివాసులును ఆమె ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ట్రాన్స్పోర్ట్ సమస్య, మిల్లర్ల సమస్య రాకూడదని ఆదేశించారు. దాన్యం కొనుగోలులో ఇబ్బంది కాకుండా ఎప్పటికప్పుడు ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ ద్వారా తాను సమీక్షి ంచడమే కాకుండా, మిల్లర్లతో సమావేశాలు నిర్వహించి ధాన్యం కొనుగోలును వేగవంతం చేస్తున్నామని, ఏ మిల్లుకు ఎంత దాన్యం అవసరమో పరిశీలించి పంపించడం జరుగుతున్నదని స్పష్టం చేశారు .ఇతర ప్రాంతాల నుండి దళారీలు ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, అలాగే ఎవరైనా మిల్లర్లు కావాలని ఇబ్బందులు పెట్టినట్లయితే వారిపై చర్య తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరిస్తున్నామని, తనతోపాటు, పౌర సరఫరాల అధికారులు, ఇన్చార్జి రెవెన్యూ ఆదనపు కలెక్టర్ ప్రతిరోజు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొప్పోలు, గుర్రంపోడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా నిర్వహిస్తుండగా, ఈ రెండు కేంద్రాలలో రికార్డుల నిర్వహణ ,తేమ అన్ని సక్రమంగా ఉండడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్, రెవెన్యూ అదనపు ఇన్చార్జి కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, గుర్రంపొడ్ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు



# పండుటాకులైన ఎదురుచూపులేనా ?

**భువనగిరి, ప్రభాతవార్త :**

ప్రజాప్రభుత్వం ఏర్పడి నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగాలను కల్పించామని పలు వేదికలపై ఊదరగొడుతున్న నామిని వీఆర్ఏల క్రమబద్ధీకరణ పట్ల చిన్నచూపు చూస్తుంది. 61 యేండ్ల పైబడిన వీఆర్ఏ వారసులను వారి విద్యార్హతకు తగినట్టుగా రెగ్యులరైజ్ చేస్తామని జారీ చేసిన ఉత్తర్వులు ముచ్చటగా మూడేండ్లు గడిచిపోతున్నా నేటికి మోక్షం లభించడం లేదు. ప్రస్తుతం వీఆర్ఏలుగా పనిచేస్తున్న వయస్సు పైబడి కూటికి కరువై కంటి చూపు చూడలేక కాళ్ళు నడవలేక కాటికి దగ్గరవుతున్న పరిస్థితుల్లో వారసులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామన్న హామీ నెరవేరక ఆందోళన చెందుతున్నారు. కనీసం తాము బతికి ఉన్నప్పుడే ఉద్యోగ నియామకపత్రాలు చూస్తామనే సందేహం వారిని తొలుస్తుంది. తమ ప్రభుత్వం ఏర్పడగానే నోటిఫికేషన్ల ద్వారా వేలసంఖ్యలో ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని ప్రస్తుత పాలకులు చేస్తున్న ప్రకటనలతో నామిని వీఆర్ఏ కుటుంబాల్లో గంపెడాశలు నెలకొన్నాయి. గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను తొలగించగా ... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థకు పురుడుపోయడమే కాకుండా తిరిగి వీఆర్వో వ్యవస్థను పునఃరుద్ధరిస్తామని చేస్తున్న ప్రయత్నాలతో నామిని వీఆర్ఏల్లో కొంత మనోధైర్యం కలిగిన యేండ్లు గడిచిపోతున్నా క్రమబద్ధీకరణ ఫైల్లో అటకెక్కించడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. రెవెన్యూ వ్యవస్థలో గ్రామస్థాయిలో వీఆర్వోల తరువాత కీలకంగా ఉండే వీఆర్ఏల పట్ల చిన్న చూపుగా వ్యవహరించడం సరైంది కాదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నామిని వీఆర్ఏలుగా పనిచేస్తున్న ప్రత్యామ్నాయ మార్గాలకు వెళ్ళకుండా ఈ ఉద్యోగం పైనే గంపెడు ఆశలు పెట్టుకుని యేండ్ల తరబడి పనిచేస్తున్న నామిని వీఆర్ఏలు కూడా గందరగోళానికి గురవుతున్నారు. తమ ఉద్యోగ భద్రత ఉత్తర్వులు జారీకే పరిమితమా ...? లేక నియామకపత్రాలు అందుకుంటామా అనే సందేహంలో పడ్డారు. నామిని వీఆర్ఏలుగా పనిచేస్తున్నప్పటికి ఇప్పటికే వయస్సు పైబడి కొంతమంది చనిపోవడంతో ఉద్యోగ భద్రత లభిస్తుందని కలలు కన్న ఆశలు అడియాశలు గానే మిగిలిపోతున్నాయన్న ఆవేదన బాధిత కుటుంబాల నుంచి వ్యక్తమవుతున్నాయి. దినం పనిచేస్తే పూట గడవని వీఆర్ఏ కుటుంబాలు నిత్యం తహసిల్దార్ కార్యాలయాల్లో నామిని వీఆర్ఏగా బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేకపోవడంతో ముందు నుయ్యి ... వెనుక గొయ్యి అన్న చందనంగా వారి పరిస్థితి నెలకొంది. వాస్తవంగా జూలై 24,2023న రెవెన్యూ వ్యవస్థలో పనిచేసే వీఆర్ఏలను వారి అర్హతకు తగ్గట్టుగా ఉద్యోగ కల్పన సృష్టించి వివిధ శాఖలకు బదిలీ చేశారు. అదే 61 యేండ్లు పైబడిన వీఆర్ఏల కుటుంబాల నుంచి వారసులుగా తక్షణమే విధుల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పిస్తామని గత ప్రభుత్వం జారీ చేసిన జీవోఎంఎస్ నెంబర్ 81లో స్పష్టంగా పేర్కొన్నా ... మూడేండ్లు గడిచిపోతున్నా క్రమబద్ధీకరణ ప్రక్రియ అటకెక్కినట్లే కనిపిస్తుంది. ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ జిల్లాలో నామిని వీఆర్ఏలుగా 408 మంది తహసిల్దార్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తుండగా అందులో యాదాద్రి జిల్లాలో 168, నల్గొండ జిల్లాలో 160 మంది, సూర్యాపేట జిల్లాలో 80 మంది చొప్పున విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కనికరం చూపి రేపో మాపో చావుకు దగ్గరవుతున్న వీఆర్ఏల కుటుంబాలకు చెందిన వారసులకు ఉద్యోగ భద్రత కల్పించి కనికరం చూపాలని కోరుతున్నారు.

# దేశంలో అక్రమంగా ఉంటున్న పాకిస్తానీలను వారి దేశాలకు పంపివేయాలి..

## తహసిల్దార్లకు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

భారతదేశంలో అక్రమంగా ఉంటున్న, పాకిస్తాన్ దేశీయులను వెంటనే వారి దేశాలకు పంపించివేయాలని, దేశ భద్రతను కాపాడాలని బిజెపి నాయకులు తూర్పాటి రాజు, కొలకాని రాజులు అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట మండల తహసిల్దార్ కార్యాలయాలలో బిజెపి నాయకులు తహసిల్దార్లకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్ పహాల్గామ్‌లో గత నెల 22న పాకిస్తాన్, ఐఎస్ఐ శిక్షణ పొందిన మతోన్మాద ఉగ్రవాదులు భారతీయులపై ముఖ్యంగా హిందువులపై కాల్పులు జరిపి 26మంది అమాయకులైన భారతీయుల్ని చంపిన చర్యను యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండించిదన్నారు. ఇలాగే పాక్ కవ్వింపు చర్చలకు పాల్పడితే భారత్ యుద్ధం ప్రకటిస్తే అమెరికా, జపాన్, ఇజ్రాయిల్ మెజార్టీ దేశాల మద్దతుతో పాకిస్తాన్‌ని ప్రపంచ పటంలో లేకుండా చేస్తామని బహిరంగంగా ప్రకటించాయన్నారు. ఇక్కడున్న రాష్ట్ర ప్రభుత్వాలు బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు పాక్ జాతీయులను గుర్తించడంలో మీనమేషాలు లెక్కించడం శోచనీయమన్నారు. మనదేశంలో అక్రమంగా ఉంటున్న పాకిస్తాన్ దేశస్తులను వెంటనే వారి దేశానికి పంపాలని, ప్రధాని నరేంద్ర మోడి యుద్ధం కొరకు ఏ నిర్ణయం తీసుకుంటారో అనే భయంతో పాకిస్తాన్‌లో ఉగ్రవాదులు భయంతో వనికిపోతున్నారన్నారు. ఈ దేశంలో ఉంటున్న పాకిస్తాన్ మీద ప్రేమను చూపిస్తున్న పాకిస్తాన్ ప్రేమికులు ఎవరున్న ఈ దేశం నుండి వెళ్లిపోవాలని వారు కోరారు. ఇప్పటికైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పాక్ జాతీయులను అన్ని జిల్లాల్లో దేశం నుంచి తరలికొట్టాలని, అన్ని రాష్ట్రాలకు నరేంద్రమోడి ప్రభుత్వం, కేంద్ర హోంశాఖ గత నెల 25న ఇచినచన ఆధేశాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురినతంచి వారిని వారి దేశాలకు పంపేంఉదకు చర్చలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, రావుల వేణు, గంగిశెట్టి రాజు, పైళ్ల వెంకట్ రెడ్డి, నరేందర్ రావు, శశిధర్, రమేష్, గణేష్, సంపత్, స్వామి, అశోక్, రాజేష్‌ఠాకూర్, ఇటుకల స్వరూప, శివన్న, రవి, మోడం రాజు, రాకేష్ ఠాకూర్, ఉడుగుల మహేందర్, పొనగంటి రవిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

*నడిగూడెం, మే 6, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ నాయకులతో మాట్లాడిన తీరు ఉద్యోగుల మనసులను తీవ్రంగా గాయపరచే లా ఉందని ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగస్వాములే అనే విషయం మరచి వారి ఆత్మాభిమానం దెబ్బతినేలా,ఉద్యోగులను కించ పరిచేలా మాట్లాడటాన్ని రాష్ట్ర తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు రావెళ్ళ సీతారామయ్య, జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు అన్నారు.ప్రభుత్వంలో భాగస్వాములైన ఉద్యోగులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధాన కర్తలుగా ఉండి ప్రభుత్వ నిర్ణయాలను అమలు పరచడంలో కీలకంగా వ్యవహరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ఉద్యోగుల అధికారం లోకి రావటం కోసం ఆచరణ సాధ్యం కాని పలు ప్రజాకర్షనీయమైన వాగ్దానాలు చేసి ఇప్పుడు వాటిని అమలు చేయడం చేతగాక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదు అప్పు ఇచ్చే నాధుడు కనిపించడం లేదని తప్పుడు ప్రకటనలు చేసి ప్రజలను ఉద్యోగుల ను తప్పుదారి పట్టించడం ముఖ్యమంత్రి హోదా కు తగదు అన్నారు.ఉద్యోగులు ప్రభుత్వాన్ని ఏమీ గొంతెమ్మ కోరికలు కోరటం లేదు అన్నారు.ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రతి ఆరు నెలల కాలానికి ఒకసారి డీ ఏ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి.అటువంటిది గత రెండున్నర సంవత్సరాల నుంచి ఉద్యోగులకు చెల్లించాల్సిన డీ ఏ ప్రకటించకుండా పెండింగ్ డీ ఏ లు ఇవ్వమని ఉద్యోగులు అడగడం నేరంగా ముఖ్య మంత్రి గకనపడటం దురదృష్టకరం అన్నారు. రాజ్యంగా బద్దంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఉద్యోగుల వేతనాలు సవరించాలి. రాష్ట్రంలో2023 జూలై నుండి వేతనాలు సవరించి అమలు చేయాల్సిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వము పై ఉంది అన్నారు.అది అమలు చేయక పోగా 2023 జూలై నుంచి వేతనాలు సవరించి అమలు చేయాలని అడిగిన ఉద్యోగులను ,ఉద్యోగ సంఘాల నాయకులను అవమాన పరిచేలా ముఖ్యమంత్రి మాట్లాడటం గర్హనీయం అన్నారు.ఉద్యోగులు తమ జీతం నుండి జీ పీ ఎఫ్ లో తాము పొదుపు చేసుకున్న సొమ్ము నుండి కొంత కుటుంబ అవసరాల రీత్యా పిల్లల చదువుకోసం లేదా పిల్లల పెండ్లి కోసం రుణం ఇవ్వమని దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం సంవత్సరాల తరబడి పెండింగ్ పెడుతుంటే ఉద్యోగులు అప్పులు చేసి తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు.ఉద్యోగులు తమ పిల్లలకు ఉచిత చదువు గురించి అడగలేదు,వారి పిల్లకు ఫీజులు మాఫీ చేయమని అడగలేదు. జీ పీ ఎఫ్ లో దాచుకున్న సొమ్ము అవసరాలకు రుణ రూపంలో ఇవ్వమని అడిగితే , ఇవ్వకుండా సంవత్సరాల తరబడి పెండింగ్ పెడుతుంటే ఉద్యోగులు అడిగితే ముఖ్యమంత్రి కి నేరంలా కనపడుతుంది అన్నారు.ఉద్యోగులు దాచుకున్న సొమ్ము అవసరాలకు అడగడం కూడా నేరమా!ఎన్నికల మేనిఫెస్టో లో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కు ఇచ్చిన హామీలను అమలు చేయమని మాత్రమే తాము కోరడాన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీ ల చేతిలో పావులు గా మారినరని చిత్రీకరించడం సరైంది కాదన్నారు. ముఖ్యమంత్రి మానవీయ కోణంలో ఆలోచించి ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న హెల్త్ కార్డు వంటి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలను చర్చలకు పిలిచి చట్టబద్ధమైన, న్యాయమైన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వేనేపల్లి శ్రీనివాసరావు, రఘు ,ఖలీల్ అహ్మద్, అంజయ్య పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## నుర్జాహ బేగం మృతి బాధాకరం



*అనంతగిరి మే 02 ప్రభాత వార్త:*

పేదల వైద్యుడిగా పేరొందిన ఆర్.ఎం.పి వైద్యుడు డాక్టర్ ఖాజా సతీమణి సయ్యద్ అమీర్ బి నూర్జహాబేగం మృతి చాలా బాధాకరమని రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో డాక్టర్ ఖాజా నివాసానికి వెళ్లి గత రెండు నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందిన నూర్జహా బేగం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ ఖాజా కుటుంబం ఆంధ్ర ప్రాంతం నుంచి ఎన్నో ఏళ్ల క్రితం అమీనాబాద్ గ్రామానికి వచ్చి స్థిరపడి ఇక్కడ కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించారని కొనియాడారు.వారి పిల్లలను కూడా ఉన్నత స్థాయిలో తీర్చిదిద్ది అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. వారి మృతి అమీనాబాద్ గ్రామ ప్రజలకు తీరని లోటు అన్నారు. సంతాపం తెలిపిన వారిలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బ్రహ్మం,జిల్లా ఉపాధ్యక్షులు సరికొండ నాగరాజు, ముత్తినేని కోటేశ్వరరావు,కాశి రాజు తదితరులు పాల్గొన్నారు

## మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు

*నడిగూడెం, మే 6, ప్రభాతవార్త:*

రైతులెవ్వరు కూడా వ్యవసాయ వరి కొయ్యలకు నిప్పు పెట్టకుండా ఉండాలని నడిగూడెం ఎస్సై జి .అజయ్ కుమార్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఎక్కువగా దొంగలు దొంగతనాలు పాల్పడతారని రైతులు బావుల వద్ద మోటర్లు విద్యుత్ వైర్లు పైపులు ఉండకుండా జాగ్రత్త వహించాలని సూచించారు .మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు . యువకులు లైసెన్స్ లేకుండా త్రిబుల్ రైడింగ్ నలుగురు ఇద్దరు చొప్పున మద్యం సేమించి రోడ్ల పైన విచ్చలవిడిగా వాహనాలు నడుపుతున్నారన్నారు .ఈత కోసం బావులు చెరువులు కాలువల వద్దకు పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు జాగ్రత్తగా వహించాలని సూచించారు .పిల్లలకు వాహనాలు ఇచ్చి ఇబ్బంది పడవద్దు కోరారు .దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు .గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు ప సమాచార ఇవ్వాలని అజయ్ కుమార్ తెలిపారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్ నాయకులు



*హుజూర్‌నగర్‌టౌన్ మే 6 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారదను మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు న్యాయమూ ర్తి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించి హుజూర్‌నగర్ న్యాయస్థానాల పరిశీలనకు రావాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్‌కు రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ల తాత్కాలిక భవనాల నిర్మాణాల కొరకు స్థల పరిశీలన కోసం రావాలని కోరారు. వారం రోజుల్లో తప్పనిసరిగా హుజూర్‌నగర్ కోర్టును సందర్శిస్తానని ఆమె తెలిపారు. స్వల్ప కాలంలోనే హుజూర్‌నగర్‌కు 3 జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరు చేయించుకోవడంలో బార్ అసోసియేషన్ కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ కార్యదర్శి చెనగాని యాదగిరి,ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు,న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు,ఎస్.రవికుమార్,ధూళిపాల శ్రీనివాసరావు,ఏజిపిలు రేణుకాదేవి,సురేష్‌కుమార్,సంధ్య,కోల రమాదేవి,అంబటి శ్రీనివాసరెడ్డి,గొట్టె ప్రశాంత్,చిత్రం నాగేష్,ఉప్పల గోపాలకృష్ణమూర్తి, రామలక్ష్మారెడ్డి, వెంకటేష్,రమేష్,ప్రవీ ణ్‌కుమార్,అడవిరాముడు, సురేందర్‌రెడ్డి, రామారావు, సైదాహుస్సేన్, శ్రీనునాయక్,పసుపులేటి వీరు,నాగపాషా పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గేదె మృతి

*గట్టుప్పల్,6మే,ప్రభాతవార్త:*

ఈ వార్త చాలా విషాధకరం.నల్లగొండ జిల్లా గట్టుప్పల మండలం నామాపురం గ్రామానికి చెందిన పేద రైతు వీరమల్ల శ్రీశైలం ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షానికి పిడుగుపాటుకు గురై తన విలువైన గేదెను కోల్పోయారు.సుమారు రూ.1.20 లక్షల విలువగల ఈ గేదె మృతి చెందడంతో వారి కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయింది.ఈ ఘటనపై మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు కంచుకట్ల సంపత్ స్పందించి,బాధిత రైతు కుటుంబానికి ప్రభుత్వం తక్షణం సాయం అందించాలని కోరారు.పేద రైతులకు ఈ సహాయం ఎంత అవసరమని,ప్రభుత్వం తగిన నష్ట పరిహారం అందించి రైతుకు మద్దతుగా నిలవాలన్నారు.

## ఊరకుక్కల దాడిలో కృష్ణ జింక మృతి

*మర్రిగూడ,6మే,ప్రభాతవార్త:*



ఊరకుక్కల దాడిలో కృష్ణ జింక మృతి చెందిన సంఘటన మర్రిగూడ మండలం కమ్మగూడెం గ్రామ పరిధిలోని పొలాలలో ఆలస్యంగా వెలుగు చూసింది.వేసవిలో దాహార్తి,ఆహారం కోసం కృష్ణ జింకలు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తుండగా,కమ్మగూడెం గ్రామానికి చెందిన ఊర కుక్కలు దాడి చేసి చంపివేసినట్లు స్థానికులు తెలిపారు.అయితే సంబందిత అధికారులకు ఇక్కడ పరిస్థితిని తెలిపినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని స్థానికులు తెలపడం మరింత ఆశ్యర్యానికి గురిచేసింది.అటవీశాఖ అధికారులు మర్రిగూడ మండలంలో ఉన్నారా.. లేరా అనే విషయం ప్రశ్నార్ధకంగా మిగిలింది.దీనిపై తక్షణం సంబందిత రాష్ట్ర,జిల్లా ఉన్నత అటవీశాఖ అధికారులు స్పందించి మండలంలో పని చేస్తున్న అటవీశాఖ అధికారులపై విచారణ చేపట్టి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మర్రిగూడ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మూగజీవాలైన కృష్ణ జింకలు,జాతీయ పక్షి నెమళ్లు అడవి పందులు,వేటగాళ్ల బారిన పడుతున్నప్పటికీ అధికారులపర్యవేక్షణ కరువైందని మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## స్వప్న మృతికి అశోక్ గౌడ్ సంతాపం

*ఊట్కూరు రాజపేట మే 6 ప్రభాతవార్త*



రాజపేట మండలం బసంతపురం గ్రామానికి చెందిన బిజెపి కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి వదిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెండు భాస్కర్ రెడ్డి సతీమణి స్వప్న అనారోగ్యంతో మరణించగా మంగళవారం పార్థివ దేహానికి పులమాల వేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ నివాళులు అర్పించారు. శ్రీనివాస్ నాయక్ గాండ్ల నర్సింగరావు తదితరులున్నారు.

## 52 ద్విచక్ర వాహనాలు సీజ్

*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 6*

మండల కేంద్రంలోని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఆదేశాల మేరకు నల్లగొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి నార్కట్పల్లి సిఐ నాగరాజు ఎస్సై క్రాంతి కుమార్ సిబ్బంది తో కలిసి నార్కట్పల్లి మండల కేంద్రంలోని సోమవారం సాయంత్రం గుర్తుతెలియని ద్విచక్ర వాహనాలను, నో పార్కింగ్ లో పెట్టిన ద్విచక్ర వాహనాలను మొత్తం 52 వాహనాలను సీజ్ చేయడం జరిగింది ఇప్పటికైనా ద్విచక్ర వాహనాలు కార్లు నోన్ పార్కింగ్ ప్లేస్లలో పెట్టడమే కాకుండా ఆర్సిలు లేని వాహనాలు కొనడం కూడా చట్టరీత్యా నేరమని ఇట్టి వాహనాలను తమ తమ ఓనర్లు నార్కట్పల్లి పోలీస్ స్టేషన్కు వచ్చి పత్రాలు చూపించి చాలాను కట్టి వాహనాలను విడిపించుకోవాలని నార్కట్పల్లి ఎస్ ఐ క్రాంతి కుమార్ తెలిపారు

## ఈతకు వెళ్లి బాలుడు మృతి

*వలిగొండ మే 6 ప్రభాతవార్త :*

ఈత కోసం వెళ్లి ప్రమాదవశాత్తు చెవిటి, మూగ బాలుడు బావిలో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని ఎం తుర్కపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన బట్టు సుధాకర్ కుమారుడు చెవిటి మూగ ఆయన బట్టు చరణ్(12) తన అన్న కుమారుడు గౌతమ్ తో కలిసి 5525రోజు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తుమ్మల బాల్ రెడ్డి వ్యవసాయ వద్దకు వెళ్లి బావి ఒడ్డున స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడగా ఈత రాక చరణ్ మునిగి పోయాడు. అక్కడే ఉన్న గౌతం సాయంత్రం వరకు భయంతో ఎవరికి చెప్పక సాయంత్రం ఏడు గంటల సమయంలో చెప్పగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు సంఘటన స్థలాన్ని చేరుకొని గాలింపు చర్యలు చేపట్టి మోటార్ల సాయంతో నీటిని తొలగించి మంగళవారం ఉదయం ఏడు గంటలకు మృతదేహాన్ని బయటకి తీశారు. సమాచారం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని రామన్నపేట ఏరియా హాస్పిటల్ కు తరలించి మృతిని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న 4 మట్టి టిప్పర్లు పట్టివేత

*హుజూర్ నగర్ టౌన్,మే 6, ప్రభాత వార్త :*



హుజూర్నగర్ నియోజకవర్గంలో పలుచోట్ల అక్రమ తవ్వకాలు చేస్తూ అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న నాలుగు టిప్పర్లను మంగళవారం రెవిన్యూ అధికారులు పట్టణంలోని ఇందిరా చౌక్ సమీపంలో పట్టుకొని సీజ్ చేశారు. ఆర్ ఐ ఎండి షరీఫ్, జూనియర్ అసిస్టెంట్ మేకపోతుల శ్రీనివాస్ లు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అనుమతులు లేకుండా మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తున్న తుంగతుర్తి చెందిన మామిడి సురేందర్, వీరబోయిన అఖిల్,నక్కగూడెం చిన్న బానోతు రాములు ల టిప్పర్లతో పాటు మరొక టిప్పర్ను స్వాధీనం చేసుకోగా దాని డ్రైవర్ పరారైనట్లు తెలిపారు.

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం

**అనంతగిరి మే 06 ప్రభాత వార్త :**

రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుగు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం గ్రామంలో జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల కోఆపరేటర్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పిలుపు మేరకు పలు గ్రామాల్లో పాదయాత్ర చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు



పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేడ్కర్, గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.అమిత్ షా అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర పుల్లారెడ్డి, బానోతు బాబు నాయక్,ముత్తినేని కోటేశ్వరరావు,డేగ కొండయ్య,ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు,మాజీ వైస్ ఎంపీపీ రామ, చిలకమూడి శ్రీనివాసరావు, రామకోటయ్య, ధారావత్ సైదులు,వీరబాబు, బాబు,వేణు, కోటేశ్వరరావు,జ్ఞానేందర్ [illegible] రెడ్డి,నరేష్,విక్రమ్,చందర్రావు,నాగేశ్వరరావు,అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి వాఖ్యలు ఆక్షేపణీయం

**కోదాడ, మే 6, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరిచేలా, తెలంగాణ ప్రజలను ఢిల్లీలో దొంగలుగా చూస్తున్నారని, ఉద్యోగులు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే విధంగా వాఖ్యలు చేయడాన్ని టీపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదనీ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రామ నరసయ్య అన్నారు. మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి వ్యతిరేకం కాదనీ, ప్రజలు పాలకులకు అధికారాన్ని అప్పగించింది ప్రజలందరీ బాగోగుల కోసమేనని. ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమేననే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యోగులు జి.పి.ఎఫ్, టిఎస్జిఎల్ఐ లలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉంచడం, 30 ఏళ్ళకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా ప్రభుత్వానికి



సేవలు అందించి రిటైర్డ్ అయిన పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తే, ప్రభుత్వం ఉద్యోగులు బోనస్ ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నారని ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి అసత్యాలను మాట్లాడడం శోచనీయనన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రేస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలనే డిమాండ్లుగా చేసుకొని నేడు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తున్నవి. ప్రభుత్వం గత పదిహేను నెలలుగా అనేక మార్లు ఉద్యోగ జె.ఎ.సి.తో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పి నేడు ఉద్యోగులకు మొండి చెయి చూపెడుతూ వంచిస్తున్నదన్నారు. ఉద్యోగ జె.ఎ.సి. ప్రభుత్వం ముందు పెట్టిన 57 డిమాండ్లలో సుమారు 40 డిమాండ్లు ఆర్థికేతరమైనవే. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేసిన మంత్రుల ఉప కమిటీ అనేది పేరుకే మిగిలిపోయింది. రాష్ట్రం ఆర్థికంగా దివాళ తీయడానికి ప్రభుత్వ పాలకులే బాధ్యత వహించాలి. సామాన్య, మధ్యతరగతి ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. ఉద్యోగులను బెధిరించి, ప్రజలకు ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టి బాధ్యతల నుండి తప్పించుకొనే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి ఉద్యోగులపై అసంబద్ధ వాఖ్యలు చేశారు. ఉద్యోగులుగా న్యాయపరంగా రావాల్సిన హక్కుల కోసం నిరంతరం పోరాడుతాము. ప్రజల సంక్షేమానికి, హక్కుల సాధనకు టీపీటీఎఫ్ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సిహెచ్ బిక్షం ఏ హనుమంతరావు బడుగుల సైదులు పాల్గొన్నారు.

## గిరిజా ప్రియదర్శిని మృతికి నివాళి.

**కోదాడ , మే 6 ప్రభాతవార్త :**



కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో మంగళవారం ఇటీవల మృతి చెందిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని మరణానికి సంతాపం తెలిపి,చిత్రపటానికి పూలమాలలు వేసి, మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రియదర్శి అకాలమరణం న్యాయ రంగానికి తీరని లోటన్నారు. జిల్లా న్యాయమూర్తిగా వివిధ జిల్లాల్లో ఎనలేని సేవలందించారన్నారు. సామాన్య ప్రజలకు న్యాయాన్ని అందుబాటులోకి తేవడంలో స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో తనదైన ముద్ర వేసారన్నారు. ఆమె హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిని పొందిన అనతి కాలంలోనే న్యాయ రంగానికి గర్వకారణంగా నిలిచారన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్నా ఆన్లైన్లో కేసులు విని,తీర్పులిచ్చారన్నారు. ఆమె అకాల మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. న్యాయమూర్తిగా ఆమె చేసిన సేవలు,ఆమె తీర్పులు న్యాయవ్యవస్థ పట్ల నమ్మకాన్ని పెంచడమే కాక, సమాజంపై సానుకూల ప్రభావం చూపినవిగా నిలిచాయన్నారు. ఆమె న్యాయ సేవలు చిరస్మరణీయమవుతాయని, న్యాయ వాదుల హృదయాల్లో ఆమె శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్య క్షులు ఉయ్యాల నర్సయ్య, కోశాధికారి కోడూరు వెంకటేశ్వరావు,సీనియర్ న్యాయవాదులు పాలేటి నాగేశ్వరరావు, సాధు శరత్ బాబు, ఈదుల కృష్ణయ్య, యడ్లపల్లి వెంకటేశ్వరరావు,ళీజు చలం,నవీన్,కె మురళి,ధనలక్ష్మి ్రై రహీం,బి.గోవర్ధన్,దొడ్డ శ్రీధర్,హేమలత,యశ్వంత్ రామారావు, నాళం.రాజన్న,తాటి మురళి,రియాజ్,పాషా,నాగరాజు,శరత్ కుమార్,నాగుల్ మీరా, కోదండపాని తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ



**అనంతగిరి మే 06 ప్రభాత వార్త:**

పౌష్టికాహారంతో క్షయవ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకుంటారని,ప్రతిఒక్కరూ క్షయవ్యాధి నుంచి విముక్తి పొందడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్యాధికారి రంజిత్ కుమార్ అన్నారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్,క్షయమిత్ర పౌష్టికాహార సహాయ కార్యక్రమంలో భాగంగా మంగళవారం క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి పౌష్టికాహార కిట్లు దోహదపడతాయన్నారు.క్షయ వ్యాధి చికిత్స కాలం 6 నెలలకు సరిపోను పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పొగ తాగడం,మత్తు పానియాలు తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి లోపించి క్షయవ్యాధి ప్రబలుతుందని తెలిపారు.రోగ నిరోధక శక్తిని కోల్పోకుండా ఈ పౌష్టికాహారం కిట్లు ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలోహెచ్ ఈ ఓ ఉపేందర్,టి.బి నోడల్ పర్సన్ ఉమా మహేశ్వరి,హెల్త్ అసిస్టెంట్ మధు బాబు,ఏఎన్ఎం ఉమా,ఆశాలు,నిక్షయ్ పోషకాహార కిట్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.




## వాయిలసింగారంలో నీటి కష్టాలు బిందెలతో నిరసన



**అనంతగిరి మే 06 ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని వాయిలసింగారం గ్రామంలోని ముదిరాజ్ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొంది.2 నెలలుగా నీటి సమస్య నెలకొన్నా పంచాయతీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదన్న ముదిరాజ్ కాలనీ వాసులు బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.నీటి కష్టాలలో ఉన్న తమను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన చెందారు.కాలనీలలో సుమారు 300 కుటుంబాలు ఉన్నాయి.బోరు పనిచేయక పోతే ట్యాంకర్ల ద్వార నైనా నీరు అందించాల్సి ఉన్న అ మేరకు చర్యలు తీసుకోవడం లేదు.కాలనీలో నీటి సమస్య తీర్చమంటే పంచాయతీ అధికారులు,సిబ్బంది పొంతన లేని సమాధానం చెబుతున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజాప్రతినిధులు లేరని తాము చేసేది ఏమి లేదని దీన్నే సాకుగా చూపి రెండు నెలల తరబడి ముఖం చాటేస్తున్నారు.ఇంకోవైపు ఎప్పుడో వారానికి ఒక్క సారి కూడా మిషన్ భగీరథ నీటి సరఫరా అవడం లేదని, వచ్చిన సమయంలో కేవలం ఒకటీ లేదా రెండు బిందెలు మాత్రమే వస్తాయని అవి కూడా ఏ సమయంలో వస్తాయో తెలియక కొళాయి వద్ద పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై కలెక్టర్ స్పందించి తమ నీటి సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## వేసవి ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**అనంతగిరి మే 06 ప్రభాతవార్త:**




ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించిన వేసవి ఉచిత శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు సూచించారు. మండల పరిధిలోని గొండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వేసవి ఉచిత శిక్షణ శిబిరాలను ఎంఈఓ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని శిక్షణ శిబిరాలను ప్రారంభించిందన్నారు.నెల7 నుండి 15 రోజుల పాటు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యార్థులకు జనరల్ ఇంగ్లీష్, బేసిక్ గణితం, డ్రాయింగ్ వివిధ అంశాలలో విద్యార్థులకు శిక్షణను ఇచ్చేలా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశారన్నారు.ఈ అవకాశాన్ని మండలంలోని ఆరో తరగతి నుండి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనీ ఎంఈఓ కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరత్నం, ఇన్ స్ట్రక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులు సమ్మెకు సిద్ధం

**అనంతగిరి మే 06 ప్రభాత వార్త :**

మండల పరిషత్ కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 19 నుంచి సమ్మె చేస్తామని ఇన్చార్జి ఎంపీడీవో కు మంగళవారం నోటీసు అందించారు.ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షుడు డేగ హనుమంతు రావు మాట్లాడుతూ ట్రెజరీలో ఉన్న బకాయి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీ కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించి విడుదల చేయాలని.కార్మిక సమస్యలు పరిష్కారనికి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండు సురేష్, నిమ్మది ఉపేందర్,కిరణ్,కే హనుమంతరావు,ఉమాఏసమ్మ,రేణుక పాల్గొన్నారు.



# 20న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలి

*బీబీనగర్, మే 6 ప్రభాతవార్త:*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కోసం, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె , గ్రామీణ బంద్ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింప హ్మ పిలుపునిచ్చారు.ు మంగళవారం తెలంగాణ వ్యవసాయ ు కార్మిక సంఘం బీబీనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీబీనగర్ మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశము దగ్గరికి వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహ్మా మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో, వ్యవసాయ రంగంలో తిరోగమన సంస్కరణలు, విధానాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీని ఎత్తివేయాలని కుట్రలను చేస్తూ అనేక కొత్త కొత్త జీవోలను తెస్తూ కార్మికుల బతుకులతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.10 కోట్ల మందికి పైగా ఉపాధి హామీ కూలీలు ఉంటే అందులో 54.85 లక్షల మంది ఉపాధి హామీలో పని చేస్తున్నారని వారికి ఈ సంవత్సరము 12 కోట్ల పని దినాలు అవసరం ఉంటే కేంద్ర ప్రభుత్వము కేవలము 6.5 కోట్ల పని దినాలను మాత్రమే అనుమతించిందని అన్నారు. పెద్ద ఎత్తున కూలీల సంఖ్య పెరిగి పని దినాల డిమాండ్ పెరిగిన



పరిస్థితులలో పని దినాలు పెంచేది పోయి ఎట్లా తగ్గిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి 2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజుకు కనీస వేతనం రూ. 600 ఇవ్వాలని, ఆధారిత చెల్లింపును నిలిపివేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని, ప్రమాద బీమా సౌకర్యము 10 లక్షలు ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్ తో నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, మండల నాయకులు బండారి శ్రీరాములు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కమ్మరి సునిత , కార్మికులుకొలిచెలిమే గణేష్,ఉడుత నరసింహ ,పేరబోయినబాల మల్లేష్, కుశంగలరాములు, కుమ్మరి పరుశురాం, దేవరుప్పల జాంగిర్, వర్కాల కమలమ్మ, పొట్ట రేణుక, యాదమ్మ, పి. పద్మ, కే. భాలమని, రాపోల్ సక్కుబాయి, రాంపల్లి భాగ్య, గడ్డం లలిత, బంగారి ఈదమ్మ, కుశంగల కళ, ఉడుత దుర్గ,కే. పద్మ పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

## .ఆదివాసీ ప్రాంతాల్లో మోహరించిన సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలి..

## కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చల జరపాలి..ఆదివాసీ హక్కుల పోరాట సమితి

*భువనగిరి రూరల్ మే 06 ప్రభాతవార్త:*



ఆదివాసిల ప్రాంతాల్లో మోహరించిన సైనిక బలగాలను వెనక్కు రప్పించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో బట్టు రామచంద్రయ్య అన్నారు. మంగళవారం ఆదివాసి హక్కుల పోరాట వేదిక ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో జరిగిన న పౌరసభకు ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె ఉప్పలయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు కాశపాక మహేష్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను అంతం చేస్తామని ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారతం దండకారణ్యంలో లక్షలాది మంది సైనిక బలగాలతో వైమానిక దాడులకు పాల్పడ్డుతూ మావోయిస్టుల పేరుతో అమాయక ప్రజలైన ఆదివాసీ గిరిజనులను కాల్చి చంపుతూ నిత్యం రక్తపుటేరులు పారిస్తూ.. దేశ పౌరులపై యుద్ధాన్ని ప్రకటించి కగార్ పేరుతో హత్యాకాండ కొనసాగిస్తుందని, మరోవైపు ఈ యుద్ధానికి వ్యతిరేకంగా ఆదివాసీ హక్కులకోసం ఖనిజ సంపదను కాపాడాలని కోరుతూ ప్రజాస్వామ్య బద్ధంగా సమాజంలోని ప్రజలు ప్రజాస్వామికవాదులు, రచయితలు, జర్నలిస్టులు, మేధావులనుండి వస్తున్న నిరసనను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అర్బన్ నక్సల్ అనే ముద్ర వేసి కేసులు పెట్టి జైల్లలో బంధించడం, ప్రజలపై రకరకాలుగా దాడులకు పాల్పడ్డతూ తన దోపిడీ పాలనను మరింత తీవ్రతరం చేస్తూ రాజ్యాంగ బద్దంగా నడుచుకోవాల్సిన ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా చంపేస్తాం అంతం చేస్తామని మాట్లాడటం దుర్మార్గమైన చర్య అవుతుందని ఒక వైపు మావోయిస్టులు చర్చలకు సిద్ధం అని ప్రకటించినప్పటికీ ప్రభుత్వం స్పందించకుండా ఇంకా దాడులకు పాల్పడి చంపడం చేయడం సిగ్గుచేటని ఈ విషయమై ప్రజలు ప్రజాస్వామికవాదులు రచయితలు మేధావులు వ్యతిరేకిస్తున్నారని గమనించి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజాస్వామ్య బద్ధంగా, రాజ్యాంగ బద్దంగా అలోచించి ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి దండకారణ్యంలో మోహరించిన సైనిక బలగాలను వెనక్కి రప్పించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ జాతీయ పార్టీ నాయకులతో మాట్లాడి తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ఎన్ డి ఆర్ జిల్లా కార్యదర్శి పంగ రవి, విరసం సభ్యులు పి చిన్నయ్య, డిటిఎఫ్ జిల్లా అద్యక్షులు మైలారం సత్తయ్య, పిఎంసి అద్యక్షులు సిరిపంగ శివలింగం, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు శీలం స్వామి, ఎంఆర్ పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, ఎఐకేఎంఎస్ మామిడాల బిక్షపతి, సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాల్ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిగటిద్దాం

*భువనగిరి రూరల్ మే 06 ప్రభాతవార్త*

:కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీయు జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారని, కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కులను రద్దు చేస్తూ, 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికుల శ్రమ దోపిడీకి చట్టాలు చేస్తున్నారని, దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంబంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ..రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుందని అన్నారు.కార్మిక ఐక్య పోరాటలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ పాషా,గొరిగే సోములు, జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ ,తుర్కపల్లి సురేందర్,సుబ్బురి సత్యనారాయణ,గడ్డం ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు పైళ్ల గణపతి రెడ్డి,బొడ్డుపల్లి వెంకటేశం,పొట్ట యాదమ్మ, పుప్పాల గణేష్,పోతారాజు జహంగీర్,గంధమల్ల మాతయ్య,మంచాల మధు, బండెల బిక్షం,కూరెళ్ల నర్సింహ,మిషన్ భగీరథ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి మండల అధ్యక్షులు గా సదానందం గౌడ్ నియామకం

*బీబీనగర్, మే 6 ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా కొండమడుగు గ్రామానికి చెందిన భువనగిరి సదానందం గౌడ్ నియామకం చేస్తూ బిజెపి రాష్ట్ర సంస్థ గత ఎన్నికల అధికారి యెండల లక్ష్మీ ్మనారాయణ, సహా ఎన్నికల అధికారి గీతా మూర్తి, జిల్లా సంరచన అధికారి ఎం జయ శ్రీ లు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బట్టుగూడెం గ్రామానికి చెందిన ఇంజమూరి ప్రభాకర్ లను నియమాకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. తమ నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

*ఆత్మకూరు(ఎం) మే 6 ప్రభాతవార్త:*



మండలంలోని పిఏసిఎస్, ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ మంగళవారం రోడ్డు పై బైఠాయించి అన్నదాతలు తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. భారత రాష్ట్ర సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ పాల్గొని ధాన్యం సేకరణ ప్రక్రియను నత్తనడకన సాగిస్తుండడంతో బిఆర్ఎస్ నాయకులు, రైతులు మోత్కూర్ భువనగిరి ప్రధాన రోడ్డుపై రాస్తారోకో ధర్నాను నిర్వహించారు. ప్రభుత్వం సకాలంలో రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకలు రావడంతో ధాన్యాన్ని కాపాడుకోవడం తలకు మించిన భారంగా మారిందని వాపోయారు. మార్కెట్ యార్డులకు వచ్చే లారీ ఓనర్లు రైతుల దగ్గర బస్తాకు రూ.3 రూపాయలు అదనంగా డిమాండ్ చేస్తున్నారని... చాలామంది రైతులు ధాన్యాన్ని ఆరబోసుకొని పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రైతులకు సత్వర న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, మాజీ ఎంపిటిసి యాస కవిత, మండల సెక్రెటరీ కొండపల్లి అబ్బసాయిలు, మాజీ సర్పంచ్, కోల సత్తయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోరే వెంకన్న, కొమ్మరాజుల శ్రీను, కోరే బీరప్ప, నాతి స్వామి, ఎలగందుల విజయ్ యువజన నాయకులు, పంజాల రాజు, నాతి వినయ్, గడ్డం సతీష్, శ్రీనివాస్ రెడ్డి, లోడి మధు, మల్గ క్రాంతి, శిగ మల్లేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు సమయపాలన పట్టదా....

-ప్రభుత్వ కార్యాలయంలో సమయపాలనేది...
-ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్న ఎంపిడివో,కార్యాలయ ఉద్యోగులు
-అధికారుల రాకపోకలపై అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు





**చింతపల్లి,6మే,ప్రభాతవార్త:**
ప్రభుత్వ అధికారులకు అధికారులకు సమయపాలన పట్టదా.. అంటే కొందరు అధికారుల సమయపాలన తీరు చూస్తుంటే నిజమనే చెప్పాలి.చింతపల్లి మండలంలోని ఎంపిడివో ఆఫీసే దానికి నిదర్శనంగా చెప్పుకోవాలి.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11:30 నిముషాలైనా అధికారులు రాకపోవడంతో ఖాళీ కుర్చీలతో కార్యాలయం దర్శనమిచ్చిన చిత్రాన్ని "ప్రభాతవార్త క్లిక్" మనిపించింది.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ ఉద్యోగులు 10:30 నిముషాలకు అధికారులు రావాల్సి ఉంటుంది. కానీ ఉదయం 11:30 గంటలకు కూడా కార్యాలయాలకు రాలేదంటే వారి పనితీరు అర్థమవుతుంది.అధికారులు పర్యవేక్షణ చేసే ఎంపిడివోనే సమయపాలన పాటించకుంటే కిందిస్థాయి అధికారుల సిబ్బంది సమయపాలన ఎలా పాటిస్తారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 10:30 నిముషాలకు కంప్యూటర్ ఆపరేటర్ సాయి,జూనియర్ అసిస్టెంట్ శ్రీనిధి,అటెండర్ అంజయ్యలు రాగా ,11:20కి టైపిస్టు రజిత,జూనియర్ అసిస్టెంట్ అనిల్ వచ్చి ఈ రోజు ఆలస్యమైందన్నారు. సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ నెలలో 4రోజులే డ్యూటీకి వస్తున్నారని,ఇన్చార్జ్ ఎంపివో రవి ఎప్పుడు వస్తున్నారో,ఎప్పుడువెళుతున్నారో కూడా తెలియడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.మిగిలిన అధికారులు 11:30 దాటినా కార్యాలయానికి రాలేదు.అధికారులు సెలవుల్లో ఉన్నారా..అని అడిగితే అలాంటిది ఏమీ లేదని వార్త ప్రతినిధికి కార్యాలయ సిబ్బంది తెలిపారు. గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులు ఉన్నా మండలపరిషత్ ఉద్యోగులు ఇదేఅదనుగా భావించి సమయపాలన పాటించడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కోసారి ఇటు మండల పరిషత్ పేరు,ఒక్కోసారి అటు గ్రామపంచాయతీల్లో ఉన్నామంటూ పొంతనలేకుండా సమాధానాలు చెప్పుతూ విధులకు డుమ్మా కొడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఇట్టి విషయంపై ఎంపిడివో సుజాతను వివరణ కోరగా,పొంతనలేని సమాధానం చెబుతూ మేము ఎన్నిగంటలకైనా రావచ్చు,ఫీల్డ్ విజిట్‌లో ఉన్నామని చెప్పుకుంటామని అనడం కొసమెరుపు.కాంగ్రెస్ పాలనలో క్షేత్రస్థాయిలో ఉన్న మండలపరిషత్ అధికారులు,ఉద్యోగులు ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతుండటంపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకొంటారా...లేదా ప్రభుత్వ ఉద్యోగులేకదా అని వదిలేస్తారా...అనే దానిపై వేచి చూడాలిమరి.....

## వెల్మకన్నె గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణ

### ..గ్రామస్తుల ఆవేధన, అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు






**గట్టుప్పల్,6మే,ప్రభాతవార్త:**
గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో ప్రభుత్వం భూములు ఆక్రమణకు గురవుతున్న విషయంపై గ్రామస్తులు తీవ్ర ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.1999లో టిడిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో 56,57 సర్వే నెంబర్‌లలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించినా, పొజిషన్ మాత్రం 55 సర్వేనెంబర్‌లో ఇచ్చారు.కాగా,కేటాయించిన వారిలో చాలామంది ఆ సమయంలో ఇల్లు నిర్మించుకోలేక పోయారు.తర్వాత ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకొని గ్రామాభివృద్ధికోసం ఉపయోగించాలనే ఉద్దేశంతో గ్రామసభ తీర్మానం ద్వారా దవఖానా ఏర్పాటును ప్రతిపాదించి, సంబంధిత అధికారులకు సమాచారం పంపింది.కానీ ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో,పక్క పట్టాదారు సుమారు ఎకరం భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నారు. ఈ విషయమై గ్రామస్తులు గతేడాది డిసెంబర్ నుండి ఐదారుసార్లు ఎమ్మార్వోను కలిసి ఫిర్యాదు చేసినా ఎమ్మార్వో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఫలితంగా 21ఏప్రిల్ 2025న రెవెన్యూ అధికారులు సర్వేచేసి హద్దులు నిర్ణయించి,అక్రమ కబ్జా జరిగిందని పంచనామా చేశధారు.అయితే అనంతరం అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.ఎమ్మార్వో హద్దులు ఏర్పాటు చేసి,చుట్టూ కంచె వేసి భూమిని కాపాడాలన్న గ్రామస్తుల విజ్ఞప్తిని పట్టించుకోకపోవవడంతో వారు ఆర్డీవో,జిల్లా కలెక్టర్‌లకు ఫిర్యాదు చేశారు.గ్రామాభివృద్ధికోసం ఈ భూమిని కాపాడాలని,అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు,యువత పట్టుదలగా కోరుతున్నారు.,వెల్మకన్నె భూమి విషయమై ఎమ్మార్వోను వివరణ కోరగా,మనకు ఎలాంటి సంబంధంలేదు,కానీ డిఐ సర్వే చేయాలి.ఆ తర్వాత పూర్తి వివరాలు వెలుగులోకి వస్తాయని చెప్పడం జరిగింది.ఇదిలా ఉండగా సోమరాజు గూడ పగిళ్ల వెంకటమ్మ భర్త కోటయ్యకు చెందిన 218 సర్వేనెంబర్ గల భూమిలో ఒక ఎకరం అక్రమంగా పట్టా చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది.మరో కథనంతో వార్తతో మీ ముందుకు...

## ఉద్యోగులపట్ల సిఎం వ్యాఖ్యలు ఆక్షేపణీయం



**చింతపల్లి,6మే,ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం మీడియాలో తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తెలంగాణ ప్రజలను ఢిల్లీలో దొంగలుగా చూస్తున్నారని,ఉద్యోగులు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే విదంగా వ్యాఖ్యలు చేయడాన్ని పిఆర్‌టియు మండల గౌరవాధ్యక్షులు మారెడ్డి నారాయణరెడ్డి తీవ్రంగా ఖండించారు.మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి,సంక్షేమానికి వ్యతిరేకం కాదన్నారు. ప్రజలు పాలకులకు అధికారాన్ని అప్పగించింది ప్రజలందరి బాగోగుల కోసమేనని,ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమే అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యోగులు,జిపిఎఫ్, టిఎస్‌జిఎల్‌ఐలలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచడం,3ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవలు అందించి రిటైర్డ్ అయిన పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వ ఉద్యోగులు బోనస్ ఇవ్వాలని ఉధ్యమాలు చేస్తున్నారని ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించేవిదంగా ముఖ్యమంత్రి అసత్యాలను మాట్లాడటం శోచనీయం అన్నారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలనే డిమాండ్లుగా చేసుకొని,నేడు ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు ఉధ్యమిస్తున్నాయని, ప్రభుత్వం గత 15నెలలుగా అనేక మార్లు ఉద్యోగ జెఏసితో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పి నేడు ఉద్యోగులకు మొండి చేయి చూపెడుతూ వంచిస్తుందన్నారు.ఉద్యోగ జెఏసి ప్రభుత్వం ముందు పెట్టిన 57 డిమాండ్‌ల్లలో సుమారు 40 డిమాండ్‌లు ఆర్థికేతరమైనవేనని,సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేసిన మంత్రుల ఉపకమిటీ అనేది పేరుకే మిగిలిపోయిందన్నారు.రాష్ట్రం ఆర్థికంగా దివాళ తీయడానికి ప్రభుత్వ పాలకులే బాధ్యత వహించాలని,పాలకులు అడ్వర్‌టైజ్‌మెంట్‌ల పేర్లమీద,హెలికాప్టర్ల ప్రయాణాలమీద పెడుతున్న అడ్డగోలు ఖర్చులను తగ్గించి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచకుండా సామాన్య మధ్యతరగతి ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించేవిదంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు.ఉద్యోగులను బెదిరించి ప్రజలకు ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టి బాధ్యతలనుండి తప్పించుకొనే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి ఉద్యోగులపై అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు.ఉద్యోగులుగా న్యాయపరంగా రావాల్సిన హక్కులకోసం నిరంతరంగా పోరాడుతామని ప్రకటనద్వారా ఆయన తెలియపరిచారు.

## మునుగోడు వార్త



### రాష్ట్ర ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం



**మునుగోడు మే 06 ప్రభాత వార్త**
ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదివి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షలో రెండవ ర్యాంకు సాధించిన మునుగోడు పట్టణానికి చెందిన దుబ్బ సాయి శ్రీ వర్షిత్‌ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తదుపరి విద్యా ప్రయాణంలో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని మంచి ఉన్నతమైన లక్ష్యాన్ని చేరుకొని తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టాలని అన్నారు. విద్యార్థి తండ్రి జర్నలిస్టు దుబ్బ విజయభాస్కర్, తల్లి రాధ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్వాయి జితేందర్ రెడ్డి, ఎండి అన్వర్, పందుల నరసింహ, దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల అర్హులను ఎంపిక చేయండి



**చండూరు,6మే,ప్రభాతవార్త:**
చండూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ఎంపికలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పేదలకు కాకుండా అధికార పార్టీ నాయకులు వారికి ఇష్టం వచ్చిన విదంగా అనర్హులకు కారు,ట్రాక్టర్, ఎక్కువ భూమి,గతంలో ఇందిరమ్మ ఇండ్లు పొందిన మొదలైనవారికి ఇండ్లు మంజూరు చేయిస్తూ నిజమైన అర్హులకు ఇండ్లు రాకుండా అడ్డుపడుతున్నారని,ప్రభుత్వ అధికారులను ఇండ్లుకావాలని ప్రజలు అడిగితే అధికార పార్టీ నాయకులు ఎవరి పేరు చెబితే వారి పేర్లు మాత్రమే వస్తాయని,మా చేతిలో ఏమీ లేదని వారు ఘంటాపథంగా చెప్పడం జరుగుతుందని,నిజమైన పేదలకు ఈ పథకంలో అన్యాయం జరుగుతుందికనుక రీ వెరిఫికేషన్ చేసి మండలంలోని అన్ని గ్రామాల్లోని నిజమైన అర్హులకు మాత్రమే ఇండ్లు వచ్చేవిదంగా చేయాలని కోరుతూ భారతీయ జనతాపార్టీ చండూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏకంగా అధికార పార్టీ నాయకులు సైతం ఇందిరమ్మ ఇండ్లు పెట్టుకుని పేద ప్రజలను గాలికి వదిలేయడం సిగ్గుచేటని విమర్శించారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యను పట్టించుకొని అసలైన పేదలు,అర్హులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆంధోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చేంతవరకు బిజెపి పోరాడుతుందని,పేదలకోసం పని చేసేది ఒక్క బిజెపి మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు

### విద్యార్థులకు ఆర్‌ఎస్‌ఎస్ వేసవి శిక్షణ శిబిరం

**గట్టుప్పల్,6మే,ప్రభాతవార్త:**
వెల్మకన్నె గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకోసం ఆర్‌ఎస్‌ఎస్ శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణశిభిరం నిర్వహిస్తున్నారు.ఈ శిక్షణ శిభిరంలో దాదాపు 40మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. బిజెపి మండల అధ్యక్షుడు రావుల యల్లప్ప మాట్లాడుతూ ఇలాంటి శిక్షణవల్లవిద్యార్థులు మానసికంగా,శారీరకంగా దృఢంగా తయారై సమాజానికి ఉపయోగపడే పౌరులుగా మారుతారన్నారు.చురుకుదనం అలవడి విద్యలో నైపుణ్యం పెంపొందించుకుంటారని పేర్కొన్నారు.జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య మాట్లాడుతూ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు నేర్పడంద్వారా వారు భవిష్యత్తులో సజ్జన పౌరులుగా ఎదుగుతారని,నేటి బాలలే రేపటి పౌరులన్నారు. విద్యార్థులు ఈ శిక్షణ శిభిరాన్ని వినియోగించుకోవాలన్నారు.ప్రతి రోజు కార్యక్రమం సక్రమ నిర్వహణకు యువతీ యువకులు దెందె సత్యగణేష్,వనం వరుణ్,వనం నవదీప్,బండారి శ్రీశైలం, కందాల భరత్,దెందే భరత్,దోటి శ్వేత,రావుల షణ్ముఖలు కృషి చేస్తున్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చెక్కులు పంపిణీ

*ప్రభాతవార్త నకిరేకల్ మే 6*

మంగళవారం నాడు నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూర్, నార్కెట్‌పల్లి, చిట్యాల మండలాలకు సంబంధించిన 300 లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ కింద మంజ్యూరెన చెక్కులను పంపిణీ చేశారు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజ్యూరెన 543 చెక్కులను లబ్దిదారులకు అందజేసిన. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు కల్యాణ లక్ష్మీ చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందుకుటున్న ప్రతి ఒక్క లబ్దిదారులకు శుభాకాంక్షలు గతంలో కల్యాణ లక్ష్మీ పెట్టుకోవాలంటే నాయకుల చుట్టూ తిరగాల్సి ఉండే, నేటి ప్రజా పాలన లో ఆ అవసరం లేదు, నేరుగా ఎమ్మార్వో ఆఫీస్ లో దరఖాస్తు పెట్టుకుంటే సరిపోతుంది, ప్రజలకు మనం





సేవకుడిగా ఉండాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతుంటారు, నిత్యం నేను అందుబాటులో, ఉంటా, న్యాయంపక్షానే నేను నిలబడుతా, ఇందిరమ్మ ఇండ్లు మన నియోజకవర్గంకీ 3500 మంజూరు కావడం జరిగింది, అర్హత కలిగిన వారికే ఇండ్లు మంజూరు చేస్తాం, ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా, నకిరేకల్ లో 100 పడకల ఆసుపత్రిని నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేస్తాను, ఈ రాష్టంలో ఇప్పుడు ఉన్న ఆర్థిక పరిస్థిల్లో రేవంత్ రెడ్డి గారు తప్ప ఎవరూ ఈ రాష్టంని నడపలేరు, గత పాలకులు గడిచిన 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పులు చేశారు, అవన్నీ సరిదిద్దు కుంటూ ముఖ్య మంత్రి ముందుకు పోతున్నారు, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య, నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, నకిరేకల్ ఎమ్మార్వో షేక్ జమీరుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, వార్డు కౌన్సిలర్ పావని శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఘన విజయం సాధించిన అభ్యర్థులకి సన్మానం



*ప్రభాతవార్త నకిరేకల్ మే 6*

నకిరేకల్ మున్సిపాలిటీ కల్లు గీతకార్మిక సంఘం సొసైటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అభ్యర్థులకి సన్మానం చేసిన తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, నూతన కమిటీ అధ్యక్షులుగా కొండా వెంకన్న, ఉపాధ్యక్షులు చౌగొని వెంకన్న, కార్యదర్శి మల్లెబోయిన దశరథ, కోశాధికారిగా చౌగోని నాగయ్య, తలారి వీరమ్మ, కొండా యాదమ్మ, తండు వెంకన్న, కొండా శ్రీను, బొబ్బని సైదులు డైరెక్టర్లు గా ఎన్నుకొన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ లింగాల వెంకన్న, 15వ వార్డ్ కౌన్సిలర్ య్యసారపు లక్షీ వెంకన్న, మొరుగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నకిరేకల్ నియోజకవర్గసమావేశం

*ప్రభాతవార్త నకిరేకల్ మే*

67052025న , నకిరేకల్ యందు ఉదయం 11గంటలకు తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం కలదు, ఇట్టి సమావేశంలో నూతన మండల హడ్ హక్ కమిటీల ఏర్పాటు జరుగును ,ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా కుందారపు క్రుష్ణా చారి, భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ అధ్యక్షుడు, మన నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు పులుసు శేఖర్ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నర్సన్న, ప్రధాన కార్యదర్శి నూకల శ్రీదర్ రెడ్డి, అధికార ప్రతినిధి నక్కారాంభనేష్ ముదిరాజ్, కార్యదర్శి లింగాల యాదయ్య, రాష్ట యస్సీ సేల్ ప్రధాన కార్యదర్శి మాజి శీగద్ధపాటి వెంకటేశ్వర్లు, తదితర ముఖ్యనాయకులు పాల్గోంటారు కావునా ఈసమావేశం అతి ముఖ్యమైనదిగా బావించి నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల అద్యక్షులు, కార్యదర్శులు, ముఖ్యనాయకులు, అనుబంధం సంగం నాయకులు కోరుచున్నాము,

## రైతులకు విశిష్ట గుర్తింపు కార్డులు

*చింతపల్లి,6మే,ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వ పథకాలకు రైతులకు విశిష్ట గుర్తింపు కార్డు ప్రామాణికం అని, రైతులందరూ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకుని విశిష్ట గుర్తింపు కార్డులను పొందాలని వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి కోరారు. మంగళవారంఆమె విలేకరులతో మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు తమకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుందని, రెవెన్యూశాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను రైతుయొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడంద్వారా ఈ ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందని, పిఎం కిసాన్ లబ్దిదారులకు తదుపరి రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రాష్ట ప్రభుత్వ సంబంధించిన పథకాలైన రైతు భరోసా, రుణమాఫీ, తదితర పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధంలేదని తెలిపారు. రైతు విశిష్ట సంఖ్య ను (ఫార్మర్ ఐడి)పొందడానికి ఆధార్, భూ యాజమాన్య పాస్‌పుస్తకం, ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## డబల్ రోడ్డుకు మోక్షం ఎప్పుడో

*గట్టుప్పల్,6మే,ప్రభాతవార్త:*

నారాయణపురం నుంచి గట్టుప్పల్ మీదుగా ఇడికూడా వరకు డబుల్ రోడ్డు సాంక్షన్ అయ్యింది కానీ పనులు ప్రారంభం కాలేదు. ఇంకా పనులు ప్రారంభిస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నా రాష్ట ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, తక్షణమే డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల కష్టాలు తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని సిపిఎం మాజీ మండల కార్యదర్శి బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణమే రోడ్డు సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉధ్యమాలు చేపడతామని, అవసరమైతే సంతకాల సేకరణ, ప్రజల అభిప్రాయం మేరకు పెద్ద ఎత్తున ఉధ్యమాలు నిర్వహిస్తామని, ఈ రాష్ట్రంలో పరిపాలిస్తున్న రాక్షసి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. నల్లగొండ జిల్లాలో గట్టుప్పల్ మండలం అంటే చిన్న చూపు చూడటం తగదని, తక్షణమే సమస్యలు పరిష్కరించి ,మండల అభివృద్ధికి తోడ్పడవలసిన అవసరం ఉందని, కానీ ఇంత వివక్ష చూపిస్తున్న ప్రభుత్వం కొత్తగా మండలం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నాగానీ మండలానికి ఓ ప్రత్యేక ఆఫీస్ కట్టలేదని, ఈ మండలానికి ఉండవలసిన అర్హతులు ఉన్నా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉందని, ఈ మండల పరిస్థితిని గమనించి తక్షణం పరిష్కరించి, స్థానిక సమస్యలపై, రోడ్డు సమస్య, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు వాహనాలు అడ్డుమైనప్పుడు దిగే పరిస్థితి లేదని, స్థానికంగా ప్రజలు రవాణా వ్యవస్థ పరంగాతీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే సమస్యలు పరిష్కరించాలని, మండల అభివృద్ధికి తోడ్పడాలని రాష్ట కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 6*



ఏపీ లింగోటం గ్రామానికి చెందిన నలుగురికి కళ్యాణ లక్ష్మీ చెక్కులు ..రెండు దిలీ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది కోనేటి బంగారయ్య కు 58000 రూపాయలు చెక్కు రుద్ర శ్రీను కు 46000 రూపాయలు చెక్కు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరువుగట్టు మాజీ డైరెక్టర్ గడ్డం పశుపతి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మెడబోయిన ఐలయ్య ఓరుగంటి రాములు గడ్డగూటి యాదగిరి మెడబోయిన అంజయ్య కొత్త పేట స్వామి గట్టిగుల్ల వెంకన్న మేకల శంకర్ రుద్ర శ్రీను తదిదారులు పాల్గొన్నారు





నకేరకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో చెరువుగట్టు గ్రామానికి చెందిన బండ లింగా రెడ్డి చంద్రకళ కుటుంబానికి కల్యాణ లక్షి కింద మంజూరు అయిన 1,00116 రూపాయల చెక్కును, కూకుట్ల నర్సింహా కి సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన 48,000 రూపాయల చెక్కును అందచేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వారాల రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, మల్గ శంకర్, మిట్ట వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన

*చింతపల్లి,6మే,ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన విద్యాబోధనతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తీదేడు హెడ్మాస్టర్ గడ్డం సురేందర్ తెలిపారు. మంగళవారం తీదేడు పాఠశాలలో దేడు, నెల్వలపల్లి, శర్భపురం, లక్ష్మణ్‌తండా, దేన్యతండా, కొర్రమాన్సింగ్‌తండా, రెడ్యాతండాలలో ఆధీన పాఠశాలల విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించాలని గ్రామాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు కరపత్రాలను పంచుతూ బడిబాట ప్రచారం నిర్వహించారు. మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన, నైపుణ్యంతో కూడిన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్‌యూనిఫాం, పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, రాగిజావ అందివ్వడమేకాకుండా డిజిటల్‌తరగతుల నిర్వహణ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్ని అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. 15మంది విద్యార్థులను నూతనంగా చేర్చుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పద్మ, శ్రీరాములు, దేవకుమార్, శ్రీరాములు, వాసుదేవరెడ్డి, విష్ణుకాంత, రామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నార

## స్పోకెన్ ఇంగ్లీష్ రంగంలో 10వ వార్షికోత్సవ వేడుకలు

*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 6*



నేటితో స్పోకెన్ ఇంగ్లీష్ రంగంలో 10 వసంతాలు పూర్తి చేసుకుని 11వ వసంతంలోకి వెళుతున్న సందర్భంగా అంబటి శ్రీనివాస్ కేకు కట్ చేసి ఘనంగా వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ 10 సంవత్సరాలు అనుభవంలో వారు కొన్ని వేల మందికి అనగా పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు, మహిళా గృహిణులకు, ఉద్యోగులకు, వ్యాపారవేత్తలకు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి అలాగే ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్సెస్ బోధించడం జరిగింది. ఎవరైనా సరే నేర్చుకోవాలని కోరిక పట్టుదల మరియు దృఢ సంకల్పం ఉంటే అతి సులభమైన పద్ధతిలో నేర్చుకునే విధంగా శిక్షణ తరగతులను వేసవి సెలవుల సందర్భంగా ఈ మే నెలలో 8వ తేదీన రోజుకి రెండు గంటలు చొప్పున ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు మరియు సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుండి 7 గంటల 30 నిమిషాల వరకు 30 రోజుల కోర్సు వ్యవధితో ప్రారంభించబోతున్నామని సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. 10వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కోర్సు ఫీజు మీద 50!! డిస్కౌంట్తో కేవలం 2500 రూపాయలకే మొదటి 20 మందికి అవకాశాన్ని అందిస్తున్నారు. కాబట్టి, నల్గొండ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరు. ఇప్పటినుండి మెరీడియన్ స్కూల్ క్యాంపస్ లో 365 రోజులు స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కాంపిటేటివ్ ఇంగ్లీష్ క్లాసెస్ అందుబాటులో ఉంటాయని స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్ అంబటి శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మెరీడియన్ స్కూల్ యాజమాన్యం: పాముల అశోక్ సారు, ఎస్ వెంకట్ రెడ్డి , ఎస్ రవీందర్ రెడ్డి , సిహెచ్ తరుణ్ వి శ్రీదేవి అలాగే స్కూల్ స్టాప్ మరియు పాలిసెట్, టి ఎస్ ఆర్ జె సి స్టూడెంట్స్ అదేవిధంగా సమ్మర్ క్యాంపు విద్యార్థులు. పాల్గొన్నారు

## ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

త్వరగా కాంటాలు వేసికొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం వారం చివ్వేంల మండలంలోని కుడకుడ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 7316.80 క్వింటాల ధాన్యం కుడకుడ కొనుగోలు కేంద్రం నుండి తరలించడం జరిగిందని తెలిపారు. రైతులు తాలు లేకుండా తూర్పాల పోసి శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని తేమ శాతం 17రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి



మిల్లులకు తరలించాలని నిర్వాహకులనకు సూచించారు. ఆకస్మిక వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి చిట్టెమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు

# సమన్వయంతో యూనిట్ల గ్రౌండింగ్ ను పూర్తి చేయాలి

భువనగిరి ,మే7ప్రభాతవార్త

:ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు బ్యాంకర్లు ,అధికారులు సమన్వయంతో వ్యవహరించి రాజీవ్ యువ వికాస పథకంలో లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి నాగిరెడ్డి అన్నారు . మంగళవారం నిర్వహించడం రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై మండల స్థాయి బ్యాంకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక బ్యాంకు లింకేజ్ ప్రక్రియలను సమీక్షి చేసేదుకు జిల్లాలోని వివిధ మండలాల్లో మండల స్థాయి బ్యాంకర్ల సమితి తో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశాల్లో పథకం జిల్లా సమన్వయకర్త టి. నాగిరెడ్డి పథకం మార్గదర్శకాలను వివరించి, ఎంపిక ప్రక్రియలో మండల అభివృద్ధి అధికారులకు, బ్యాంక్ మేనేజర్లు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. దరఖాస్తులను పూర్తిస్థాయిలో యం.పి.డీ.ఓ.లు, మున్సిపల్ కమీషనర్లు డెస్క్ వెరిఫికేషన్ పూర్తి చేసి వెంటనే సమర్పించాలని ఆయన సూచించారు. మే 10వ తేదీ నాటికి తాత్కాలిక లబ్ధిదారుల జాబితా



సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జినుకల శ్యామ్, భువనగిరి, బీబీ నగర్, బొమ్మలరామారం, పోచంపల్లి, తుర్కపల్లి, ఆలేరు, మోటకొండూర్, రాజపేట, యాదగిరిగుట్ట మండలాల ఎండిఓలు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా బీసీ మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ కె. శివరామకృష్ణ బ్రాంచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

బీబీనగర్, మే 6 ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని రాఘవాపురం, రుద్రవెల్లి, వెంకిర్యాల గ్రామాల్లోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం తహసిల్దార్ భగత్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు.

## ఈదురు గాలులకు ఎగిరి పడిన రేకులు

.మోతె...మే 6 ప్రభాతవార్త.

..మండలంలో పలు గ్రావ ాలలో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులు వచ్చి పలు గ్రామాల్లో మామిడి తోటల్లో మామిడికాయ నేలపాలయ్యాయి. ఉర్లుగొండ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ షాప్ పై కప్పు రేకులు ఈదురుగాళ్లకు ఎగిరి తలకిందులై రోడ్డు పక్కన పడ్డాయి.ఆ సమయంలో రోడ్డు పక్కన ఆగిన బైకు, ఆటో పై పడడంతో స్వల్పంగా ధ్వంసం అయ్యాయి . ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు .



## కూలీలకు వసతులు కల్పించాలిడి ఆర్ డి ఓ అప్పారావు

మోతె ... మే 6 ప్రభాత వార్త...



ఉపాధి హామీ పనుల వద్ద ఎండ తగలకుండా కూలీలకు వసతులు కల్పించాలని డి ఆర్డీవో అప్పారావు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామంలో నర్సరీను, ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ప్రతికూలికి వంద రోజులు పని కల్పించాలని, కూలీలకు పనికి తగిన వేతనం ఇవ్వడం జరుగుతుందని, గ్రామంలో ఏ పనులు చేపడుతున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ ని అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో వేసవిలో మొక్కలు ఎండిపోకుండా నిర్వాహకులు చూసుకోవాలని ఆయన సూచించారు. కూలీలతో మాట్లాడి ఉపాధి పనుల వద్ద సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఏపీ ఓ నగేష్, పంచాయతీ కార్యదర్శి సౌమ్య, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

: ఆత్మకూరు(ఎం) మే 6 ప్రభాతవార్త:

మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఆత్మకూరు వాస్తవ్యుడు కల్వల నరేష్ పార్థీవ దేహానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి మృతుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు కోరే భిక్షపతి, కోరే వెంకన్న, కొమ్మరాజుల శ్రీను, ఎలిమినేటి వెంకటయ్య, మల్లా క్రాంతి, గడ్డం సతీష్, పంజాల రాజు, నాతి వినయ్, లోడి ప్రదీప్ తదువరులు పాల్గొన్నారు.




## చైతన్య పాఠశాల పై శాఖపరమైన చర్యలు

హాలియా, ప్రభాతవార్త, మే 6:

ప్రభుత్వ అనుమతి లేకుండా హాలియాలో శ్రీ చైతన్య పాఠశాల ఏర్పాటు చేస్తున్నట్లు ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్లు తీసుకుంటున్న పాఠశాలపై డిఇఒ ఆదేశాల మేరకు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే గతంలో ఇదే విషయంపై హెచ్చరికలు జారీ చేసిన చైతన్య పాఠశాల సెంటర్ ఆఫీస్ ఖమ్మం వారు హాలియాలోని ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టారని వాటిని తొలగించాలని కోరడం జరిగిందని, లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

త్వరగా కాంటాలు వేసికొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం వారం చివ్వేంల మండలంలోని కుడకుడ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 7316.80 క్వింటాల ధాన్యం కుడకుడ కొనుగోలు కేంద్రం నుండి తరలించడం జరిగిందని తెలిపారు. రైతులు తాలు లేకుండా తూర్పాల పోసి శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని తేమ శాతం 17రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులనకు సూచించారు. ఆకస్మిక వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి చిట్టెమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు

# పంటల మార్పిడి చేయండి

## సుస్థిర ఆదాయాన్ని పొందండి. ఏఎంసి వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.

త్రిపురారం. ప్రభాతవార్త:

రైతులు నేల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షి౦చే పంటల మార్పిడి ని చేసి సుస్థిర ఆదాయం పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని నిడమనూరు ఏఎంసి వైస్ చైర్మన్ బు సి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సౌజన్యంతో వ్యవసాయ శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా "రైతుల ముంగిట్లోకే శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమం సందర్భంగా మంగళవారం మండలంలోని కంప సాగర్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు వరి సాగులో సేంద్రీయ పద్ధతులు పాటించి భూసారాన్ని పరిరక్షి౦చా లన్నారు. స్థానిక వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జి. శివప్రసాద్,కే. సంధ్యారాణిలు మాట్లాడుతూ పచ్చి రొట్టె వినియోగాన్ని పెంచాలని తక్కువ యూరియా, రసాయనిక ఎరువుల వినియోగం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవడంతో పాటు, నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చన్నారు. రైతులు తాము కొనుగోలు చేసిన వ్యవసాయ విత్తనాలు తదితర ముల కు సంబంధించి రసీదులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకొని కష్టకాలంలో పరిహారం పొందవచ్చు న్నారు. అదేవిధంగా లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరు వులను కొనుగోలు చేయాలన్నారు. సాగునీటి వినియోగాన్ని తగ్గించుకొని భావితరాలకు వాటిని ఉపయోగపడేలా చూడాలన్నారు. రైతుల శ్రేయస్సు కొరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పార్వతి చౌహాన్, తాజా మాజీ వైస్ ఎంపీపీ అవి రెం డ్లమట్టయ్య, పా క్స్ వైస్ చైర్మన్ వెంకటయ్య, ఏఈఓ సమీర్ పాషా, అభ్యుదయ రైతులు నంద్యాల రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొండల్



# బీసీ హక్కుల సాధన సమితి జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

. కోదాడ, మే 6, ప్రభాతవార్త:
ఈనెల 13న మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ ఎల్ఐసి బిల్డింగ్స్ లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బీసీ కార్యాలయంలో మహాసభల కరపత్రాలు విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లోనూ, చట్టసభల్లోను సరైన అవకాశాలు లభించడం లేదని, అందువల్ల ఇటీవల కాలంలో బీసీల ఐక్యత వల్ల తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టడం బీసీల విజయమని, బీసీ ఉద్యమాలకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణనకు



పచ్చ జెండా ఊపిందని ఇది బీసీల మరో విజయం అని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీసీ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ గురుకుల మరియు కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, బీసీ హాస్టల్ లో చార్జీలను తక్షణమే విడుదల చేసి బీసీ విద్యార్థులకు అండగా ఉండాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీల రిజర్వేషన్ ప్రకటించేంతవరకు ఎన్నికలు నిర్వహించవద్దని కేంద్రంలో పెండింగ్లో ఉన్న తెలంగాణ రాష్ట్ర బీసీ రిజర్వేషన్ బిల్లును షెడ్యూల్ నైన్ లో చేర్చడం ద్వారా తెలంగాణలోని బీసీలకు న్యాయం చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు. ఈనెల 13వ కోదాడలో జరిగిన బిసి హక్కుల సాధన సమితి జిల్లా మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ నాయకత్వం హాజరవుతున్నారని, సభ విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పిలుట్ల కనకయ్య, సిరాపురపు శ్రీనివాస్, సుల్తానీ వెంకటేశ్వర్లు, దుగ్గేబోయిన అంజయ్య, సిద్దిల రాములు, జిల్లా శ్రీను ,లతీఫ్, బాల బోయిన గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నడిగూడెం, మే 6, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 20062007 విద్యా సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం జరిగింది. చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చాలాకాలం తర్వాత కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకొని గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగటం ఆనందంగా ఉందన్నారు. తమ పిల్లలు కూడా ఉన్నత స్థాయికి ఎదిగేలా చదివించాలన్నారు. మంచిగా చదువుకొని పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావడంతోపాటు మంచి స్థాయికి ఎదగటం వెనక తల్లిదండ్రుల గురువుల కృషి ఎంతో ఉందన్నారు. ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనము జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, రమణమ్మ, అనురాధ, కరుణాకర్ రెడ్డి, రాంబాబు, మూర్తి, కోటయ్య పూర్వ విద్యార్థులు త్రివేణి, కవిత, హరిప్రియ పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం



మునగాల మే 6 ప్రభాతవార్త
అన్నదానం మహాదానం అని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గరిణె ఉమామహేశ్వరి శ్రీధర్ అన్నారు. మండల పరిధిలోని ముకుందాపురం ఇందిర వృద్ధ అనాథాశ్రమంలో ఉట్కూరి వెంకాయమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడువెంకటేశ్వర ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యక్రమాలను బంధువుల కుటుంబ సభ్యుల మధ్యలో కాకుండా అనాథాశ్రమంలో అనాథలను ఆదుకునే విధంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టే విధంగా వేడుకలు చేసుకోవడం తో మానసిక సంతృప్తి తో పాటు పుణ్యం ప్రాప్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి ఒరుగంటి విజయలక్ష్మి కృ. పాండు, కోశాధికారి ఆరేటి వెంకటలక్ష్మి కృ. సాంబశివరావు చౌడవరపు అనురాధ ఇందిరా అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ. వాచేపల్లి. జ్యోతి పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యం



చిలుకూరు మే 6 ప్రభాతవార్త
పేద ప్రజల సమస్యల పరిష్కారమే సిపిఐ పార్టీ లక్ష్యమని సిపిఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్ల వెంకట్రెడ్డి సిపిఐ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు . మండలంలోని నారాయణపురం గ్రామంలో మంగళవారం సిపి ఐ చిలుకూరు మండల 15వ మహాసభ జరిగింది. ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్ అధ్యక్షతన జరిగిన మహాసభల్లో ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు కమ్యూనిస్టుల పోరాట ఫలితమే పలుకులు సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నాయని అన్నారు కార్పొరేటు వర్గాలను కేంద్ర ప్రభుత్వం కొమ్ముకాస్తుందని విమర్శించారు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా చోద్యం చూస్తున్నాయని విమర్శించారు ఉపాధి హామీ పథకానికి సాయ రంగానికి కార్మిక రంగానికి బడ్జెట్లో నిధులను తగ్గించడం వల్ల దేశం ఏ రకంగా అభివృద్ధి చెందుతుందో ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు 100 సంవత్సరాల సిపిఐ పార్టీ ఆవిర్భవ ఉత్సవాలతో ముందుకు పోతూ అన్ని స్థాయిలలో మహాసభలను జయప్రదం చేసుకొని విజయవంతం కావాలన్నారు ముందుగా జెండాను పల్లా వెంకటరెడ్డి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు నాయకులు ఎల్లవుల రాములు బద్దం కృష్ణారెడ్డి కొండ కోటయ్య రెమిడాలరాజు కీసర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# సిపిఐ మండల కార్యదర్శిగా మండవ

చిలుకూరు మే 6 ప్రభాతవార్త



మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన మండవ వెంకటేశ్వర్లు సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మంగళవారం పాలెన్నారం గ్రామంలో జరిగిన సిపిఐ 15వ మండల మహాసభల్లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి ఎమ్మెల్సీ నెలికంటి సత్యం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సమక్షంలో ఈ ఎన్నిక జరిగినట్లు తెలిపారు మండలంలో సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు తన ఎన్నికకు సహకరించిన సిపిఐ నాయకులకు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు

# రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ



మునగాల మే 6 ప్రభాతవార్త
ఏఐసీసీ అత్యంత ప్రతిష్టాత్మకంగా, తీసుకున్న జై బాపుజై భీమ్ జై సంవిధాన్ కార్యాక్రమంలో భాగంగా కోదాడ శాసనసభ్యురాలు, పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఈదులవాగు తండా, నేలమర్రి, వెంకట్రామపురం, తాడువాయి గ్రామాలలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, సారధ్యంలో రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోటయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్, జిల్లా అధికార ప్రతినిధి బసవయ్య, వేనేపల్లి వీరబాబు, మండల ఉపాధ్యక్షులు సామేలు, మట్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు ఈధారావు, నాగరాజు, సతీష్ రెడ్డి, శంకర్, సైదులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి

మునగాల మే 6 ప్రభాతవార్త
సమ్మర్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ పిడతల .వెంకటేశ్వర్లు కోరారు 7 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు జడ్.పి. హెచ్.ఎస్ మునగాల పాఠశాలలో సమ్మర్ క్యాంప్ 7వ తారీకు నుంచి 23వ తారీకు వరకు 15 రోజుల పాటు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమ్మర్ క్యాంపులో చేరదలచిన విద్యార్థులు తమ పేర్లను ఏడవ తారీకు వరకు నమోదు చేసుకోవాలన్నారు. ఇట్టి సౌకర్యం లో 100 మంది విద్యార్థుల తో క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో ఆరోగ్యకరమైన స్నాక్స్ ప్రతిరోజు అందించనున్నామన్నారు. సమ్మర్ క్యాంపు వలన విద్యార్థులలో మానసిక, ఆరోగ్య ,శారీరక , పెరుగుదలకు దోహదపడే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్య కూడా పాఠశాలల్లో పెరగడానికి ఉపయోగపడు తుందన్నారు. ఈ సమ్మర్ క్యాంపు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో డాన్స్, స్పోర్ట్స్, డ్రాయింగ్ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ఏర్పాటు చేస్తామన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



నడిగూడెం, మే 6, ప్రభాతవార్త:
నడిగూడెంలో నిర్వహిస్తున్నసమ్మర్ కబడ్డీ శిక్షణలో శిక్షణ పొందుతున్న 30 మంది క్రీడాకారులకు గ్రామానికి చెందిన దివంగత ఎలక నారాయణరెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు రిటైర్డ్ టీచర్ వెంకటరెడ్డి పదివేల రూపాయల విలువగల క్రీడా దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు క్రీడాకారులు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు..ఈ కార్యక్రమంలో కోచ్ పల్లపు నాగేశ్వరావు పిడిలు మేరాజ్,రియాజ్ ఇంతియాజ్,ప్రదీప్ ఆశ కార్యకర్త సునీత, క్రీడాకారులు కరుణాకర్, సాయి, మల్లీ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులను, మహిళా కమిషన్ సభ్యులుగా నియమించాలి

మునగాల మే 6 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులకు మహిళా కమిషనర్ సభ్యులుగా స్థానం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోసుగోటి రంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఐలమ్మ జయంతి ఉత్సవాల సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఐలమ్మ వారసురాలైన చిట్యాల శ్వేత ను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమిస్తానని హామీ ఇచ్చారని, నెలలు గడుస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నేటి వరకు నెరవేర్చకపోవడం రాష్ట్ర రజకుల మనోభావాలను దెబ్బతీసే లాగా ఉన్నదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో రజాకార్లకు నిజాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి అసువులు బాసిన ఐలమ్మ కుటుంబ సభ్యులకు ఇచ్చే గౌరవమే ఆమెకు ఘనమైన నివాళి అన్నారు.

# ఉపాధి పనులను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

మునగాల మే 6 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఆకు పాముల, కోదండరాంపురం, ముకుందాపురం గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి శిరీష స్థానిక అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆకుపాముల గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న పని ప్రదేశంలో వ్యవసాయ భూములకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనుల్లో కూలీల హాజరు నమోదు మరియు మస్టర్ల నిర్వహణ పనితీరును ఆమె పరిశీలించారు, అనంతరం ఆకుపాముల ,కోదండరాంపురం, ముకుందాపురం గ్రామంలో నర్సరీలను ఆమె తనిఖీ చేసి కాళీ బ్యాగుల్లో విత్తనాలను నింపే ప్రక్రియను పరిశీలించారు, ఆకుపాముల, ముకుందపురం లో గ్రామపంచాయతీ రికార్డులను ఆమె తనకి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, ఏపీవో శైలజ, కార్యదర్శులు నాగ రాజు, కవిత, రాజేష్,ఫీల్డ్ అసిస్టెంట్లు ముత్తయ్య ,జానకి, పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*మిర్యాలగూడ, మే 6 ప్రభాతవార్త*



పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటి సభ్యులు,నియోజవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని 33వ వార్డులోనియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మండవ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పట్టణ అధ్యక్షులు వడ్డెబోయినశ్రీనివాస్, మైనార్టీ నాయకులు నసీరోద్దీన్‌బాబా అధ్వర్యంలో నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 33వ వార్డు అధ్యక్షునిగా ఎండి నజీమోద్దీన్, ప్రధానకార్యదర్శిగా సాయిభరత్, సహాయ కార్యదర్శిగామీర్జాబాబా, కోశాధికారిగా మొన్నిసాబేగం, కార్యదర్శులుగా ఎస్‌కె లతీఫ్, సంత్, వెంకన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిలకల వెంకన్నయాదవ్, గర్థాస్ ప్రభాకర్, కస్తూరి సత్యనారాయణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలని సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*



విద్యార్థుల మానసికో ల్లాసం తో పాటు వివిధ క్రీడాంశాలతో పాటు పాలు అంశాలలో వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా రవికుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 నుండి 14 ఏళ్ల వయసు మధ్య గల పిల్లలకు ఉపయోగపడేలా కబడ్డీ,వాలీబాల్, కుట్లు, అల్లికలు, నృ త్యం, స్పోకెన్ ఇంగ్లీష్ లాంటి పలు అంశాలలో జూన్ 5 వరకు శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణతో పాటు వారికి స్నాక్స్ కూడా అందిస్తున్నందున విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ శిబిరంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మెండే వెంకట్, పులిజాల విష్ణుకుమార్, ధనవత్ సైదా నాయక్, బచ్చలకూరి ఏడుకొండలు, సిఆర్పి బుర్రి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత

*ఆత్మకూరు(ఎం) మే 6 ప్రభాతవార్త*

: మండలంలోని కొరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చుంచు నర్సయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, కొరటికల్ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి వారికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోర బిక్షపతి, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు యాస ఇంద్రారెడ్డి, మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, బీఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, మాజీ సర్పంచ్ కోడిమాల యాదగిరి గౌడ్, సెక్రెటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, కొరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి, బీఆరెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దారం ఆంజనేయులు గుప్తా, మాజీ సర్పంచ్ పెండం పురుషోత్తం, నాయకులు ఎరుకల రాములు గౌడ్, మహేశ్వర మధుసుధన్, నరకుడు బిందెల అంజయ్య, పల్సం నర్సయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, బోడ చంద్రమోళి, జోగు స్వామి, మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి గోపాల్, చుంచు నర్సయ్య, నరుకుబిందెల అబ్బులు, వాకిటి సత్తిరెడ్డి, ఊదరి నర్సింగరావు, కుమ్మరకుంట్ల పరమేష్ తదితరులు పాల్గొన్నాం

## రాజీపడి కేసులు పరిష్కరించుకోవాలి

*భువనగిరి రూరల్ మే 06 ప్రభాతవార్త*



:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు ఆధ్వర్యంలో జూన్ 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసుల పరిష్కరించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాలోని న్యాయమూర్తులు, సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీసు యంత్రాంగముతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జూన్ రెండవ శనివారం రోజున జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేసుల పరిష్కారానికి దాదాపు 3228 రాజీ పడదగు క్రిమినల్ కేసులును గుర్తించినట్లు, ఈ కేసులలో పోలీసువారు కక్షి దారులకు నోటీసులు జారీ చేసి రాజీ చేసుకోవటానికి అవకాశం కల్పించాలని కోరారు. జూన్ 14వ తేది వరకు ప్రతీరోజు ప్రి సిట్టింగ్స్ ఏర్పాటు చేయడమైనదని, మధ్యవర్తిత్వ, సలహా, సంప్రదింపులకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అత్యధిక కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాలోని న్యాయమూర్థులకు, పోలీసులకు తగిన సూచనలు చేసారు. అనంతరం జాతీయ లోక్ అదాలత్ ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ, ఎపిపిఒలు సౌజన్య,పద్మజ,చంద్రశేఖర్, అవినాష్,యాదగిరిగుట్ట ఎ.సి.పి.పి.రమేష్, ట్రాఫిక్ ఎ.సి.పి.యం ప్రభాకర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్స్, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే



## తూకాలు వేయాలి

*గుండాల, మే 7 ప్రభాతవార్త :*

మండలంలోని వివిధ గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మధ్య పురం రాజు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు విన తి పత్రం అందజేశారు.ఐకేపి,పిఏసియస్ నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న సన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ,మండల పరిధిలోని నూనెగూడెం ఐకెపి సెంటర్ లో 80బస్తాల సన్న ధాన్యం పోసి ఆరబెట్టి 15రోజులు దాటినా గన్నీబ్యాగులు ఇచ్చి తూకం వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ,ఎన్నికల తర్వాత సన్న ధాన్యానికి మాత్రమే ఇస్తామని,ఇప్పుడు వానాకాలం మాత్రమే ఇస్తామని యాసంగి సన్నధాన్యం కొనుగోలు చేయమని చెప్పడం రైతులను మోసగించడమేని విమర్శించారు. మండలంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యాన్ని కొనుగోలు చేసేలా అనుమతులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యానికి సరిపడా




## సామాజిక సేవలో చక్రీనాయక్ అదర్శనీయుడు

*మిర్యాలగూడ, మే 6 ప్రభాతవార్త*



తనకున్న మంచి మనసు ఔధార్యంతో చక్రీ యువసేన అధ్వర్యంలో చేస్తున్న పలు సామాజికకార్యక్రమాలతో చక్రీ పలువురికి అదర్శనీయుడిగా నిలిచారని ప్రజల నుండి అభినందనలు వెన్నవెత్తుతున్నాయి.మంగళవారం గణేష్‌నగర్‌కు చెందిన ఎత్తం రాంరెడ్డి అకస్మిక మరణంతో బాధితుడిని అంతిమ సందర్శన కోసంవచ్చిన బంధుమిత్రులకు పట్టణంలోని ప్రకాష్‌నగర్ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అంగోతు చక్రీనాయక్ తన సొంత ఖర్చులతో వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. దీంతో మృతుని బంధుమిత్రులతో పాటు, వార్డుకు చెందిన పలువురు అయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వార్డు అభివృద్దిలో భాగంగాతాను పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువతానన్నారు. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా మానవ సేవేమాధవ సేవ మనస్ఫూర్తితో సమాజ హితం కొరకు పరోపకారమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.

## డాన్స్ మాస్టర్‌లందరూ సమిష్టిగా పనిచేయాలి

*మిర్యాలగూడ, మే 6 ప్రభాతవార్త*




డాన్స్ మాస్టర్‌లందరూ సమిష్టిగా పనిచేయాలని తెలంగాణ స్పోర్ట్ జిల్లా అధ్యక్షుడు పాతనబోయిన శేఖర్,పట్టణ అధ్యక్షులు అలుగుబెల్లి వెంకట్‌లు అన్నారు. మంగళవారం తెలంగాణ డాన్స్ స్పోర్ట్‌అసోసియేషన్ అధ్వర్యంలో జిల్లా కమిటి సమావేశాన్ని స్థానిక అసోసియేషన్‌భవనంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాన్స్ మాస్టర్స్‌కు త్వరలో ఐడి కార్డులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోడాన్స్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంగాపురంలో పశువైద్య శిబిరం

*గుండాల, మే 7 ప్రభాతవార్త :*

మండలంలోని గంగాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారీ డాక్టర్ యాకుబ్ మాట్లాడుతూ పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో సుమారుగా 225 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఏరాజు , గోపాలమిత్రలు వంగూరి గోవింద్ , కృష్ణ ,శ్రీను గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా శ్రీహనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు మే 6 ప్రభాతవార్త



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో. ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చ నలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్య లు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచారు ్యలు పాల్గొ న్నారు.

## వడదెబ్బల గురించి గ్రామాలలో అవగాహన కల్పించాలి

మేళ్లచెరువు మే 6 ప్రభాతవార్త



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్య క్రమాల సభలో పాల్గొన్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం మాట్లా డుతూ అన్ని గ్రామాల్లో ఉన్న వైద ్యసిబ్బంది, ఆశా కార్య కర్తలు గ్రామీణ ప్రజలకు వేసవి ఎండల వడదెబ్బలు తగలకుండా ఉండే విధానం గురించి, వడదెబ్బ నివారణ గురించి గ్రామ గ్రామాన, వీధి వీధిన అవగాహన కల్పించాలని కోరారు. ప్రతిరోజు ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు. గర్బిణీలు ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసూతి జరిగే విధంగా చూడాలన్నారు. గర్బిణీల గురించి, బాలింతల గురించి, వారికి అందించవలసిన సేవల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ జయమనోహరి, డాక్టర్ సీతామహాలక్ష్మి, సిహెచ్‌వో సుమిత్ర, డిటీఎంవో సురేష్, టి.బి.నోడల్ బందెల రాములు, సూపర్‌వైజర్లు వినోద్, రాజకుమార్, పార్మసిస్ట్ రాజేష్, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాసరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, అన్ని గ్రామాల వైద్య సిబ ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి విద్యార్థులకు శిక్షణ శిబిరాలు

మేళ్లచెరువు మే 6 ప్రభాతవార్త

మండల విద్యాకారా ్యలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మండల విదా ్యధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ మేళ్లచెరువు, రామాపురంల లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఈనెల 7వ తేది బుధవారం నుంచి 15 రోజులపాటు విదా ్యర్థులకు వేసవి శిక్షణ శిబిరములు నిర్వహిస్తామని అన్నారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు ఉదయం 8గం.ల నుంచి 11గం.వరకు శిక్షణలో పాల్గొని నైపుణ్యతను పెంచుకోవాలని కోరారు. డ్రాయింగ్, స్పో కెన్ ఇంగ్లీష్, గణితం పజిల్స్, సైన్స్ ప్రయోగాలు, చిత్రలేఖనం, హ్యాండ్ రైటింగ్, చేతివృత్తులు, పలు అంశాలపై విదా ్యర్థులకు శిక్షణ ఇస్తామని, యోగా, క్రీడలు నిర్వహి స్తామని, విద్యార్థులకు అలా ్పహారం అందిస్తామని, విద్యార్థులంతా సది ్వ నియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ ల సభ్యులు, పాల్గొన్నారు.

## గోశాలకు పశుగ్రాసం అందజేత

హుజూర్‌నగర్‌టౌన్ మే 6 ప్రభాతవార్త



మట్ట పల్లిలో గల శ్రీరాజ్యలక్ష్మి గోశాలలో ఉన్న 150 గోవుల కోసం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మున్సిపాల్టీ మాజీ 2వ వార్డు సభ్యుడు జక్కుల శంభయ్య ఒక ట్రక్ పశు గ్రాసంగా గడ్డిని మంగళవారం అందజేశారు. గోమాతలకు గడ్డి, బెల్లం, నవధాన్యాలు, గ్రాసం అందిస్తే అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని అన్నారు. వేసవి కాలంలో ప్రతి ఒక్కరు గోశాలలో ఉన్న ఆవులకు అన్ని రకాలుగా కావలసిన గ్రాసం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికారు ్జన్‌రావు, ఉపాధ్యక్షులు కోలపూడి యోహాన్, కోడి ఉపేందర్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, అభయాంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ పొలిశెట్టి వెంకటేశ్వర్లు, తండు సాయిరాంగౌ డ్, కొత్తూరు క్రాంతికుమార్, గడ్డం అనిల్, గొట్టె కిరణ్, చప్పిడి సావిత్రి, కంప గోపి తదితరులు పాల్గొన్నారు.

## రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడిగా చిలకరాజు

నేరేడుచర్ల మే 6 ప్రభాతవార్త



రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడిగా నేరేడుచర్లకు చెందిన చిలక రాజు శ్రీనును నియమిస్తున్నట్లు రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేరాల ప్రకాష్ లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చిలకరాజు శ్రీను మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేరాల ప్రకాష్ లకు, రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రజకులను ఎస్ సి జాబితాలో చేర్చి వారికి న్యాయం చేయాలని దశాబ్దల తరబడి రజకులు అనేక అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా రజకుల ముందడుగు వేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. రజకులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తానన్నారు, నిరంతరం అందుబాటులో ఉంటూ రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు

## సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు ఉచిత శిక్షణ

చింతలపాలెం, మే 6 (ప్రభాత వార్త ):



చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7 నుండి 23వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్టు మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు జరిగే ఈ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, క్రాఫ్ట్, డాన్స్ వంటి విభాగాల్లో నిపుణులతో ఉచితంగా శిక్షణ కల్పించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు, ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు చేరాలనుకునే విద్యార్థులు కూడా ఈ శిక్షణ లో పాల్గొనవచ్చు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు.

## దేవాలయ వ్యవసాయ భూముల కౌలు వేలం

చింతలపాలెం, మే 6 (ప్రభాత వార్త) :

మండలంలోని రేబల్లె గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూములను కౌలుకు ఇవ్వనున్నట్టు దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ మేరకు వేలం ప్రకటన విడుదల చేశారు. వేలం కార్యక్రమం మే 8న ఉదయం 10:30 గంటలకు రేబల్లె గ్రామంలోని దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించనున్నారు. రేబల్లే గ్రామంలో సర్వే నంబర్ 178/1 లో య. 6.39 గుంటలు, తమ్మవరం రెవిన్యూ శివారులో కొత్తూరు గ్రామంలో సర్వే నంబర్ 417/ఆ లో య 1.00 గుంటలు భూమి కౌలుకు ఇవ్వనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. పాల్గొనదలచిన వారు ఐదు వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాల్సి ఉంటుంది. లీజు గడువు రెండేళ్లకు పరిమితం కాగా, మొత్తం భూమి కౌలు ధరను ముందుగానే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు భూముల స్వరూపాన్ని ముందుగా పరిశీలించుకోవచ్చు. మరిన్ని వివరాలకు కార్యనిర్వాహక అధికారి లక్ష ్మణరావు 9849474038 నంబరు లో సంప్రదించాలని తెలిపారు.

## దిన కూలీల మిల్లు యజమానుల మధ్య కుదిరిన వేతన ఒప్పందం



హుజూర్‌నగర్‌టౌన్ మే 6 ప్రభాతవార్త

పట్టణంలోని పలు రైస్ మిల్లులలో పనిచేస్తున్న దినసరి కూలీల కూలీ వేతన ఒప్పందంలో మంగళవారం జరిగిన సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన దినకూలీల, రైస్ మిల్లు యజమానుల మధ్య జరిగిన చర ్చలు సఫలమై ఒక అంగీకారం కుదిరింది. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను మాట్లాడుతూ పనిచేసే చోట కార్మికులు చనిపోతే రూ.10 లక్షలు, సహజ మరణం చెందితే రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం చట్టాలు చేయాలని, కార్మికులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు, రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ నాయకులు పొ లిశెట్టి లక్ష్మినరసింహారావు, దొంగరి వెంకటేశ్వర్లు, సిఐటియు అధ్యక్షులు ఇంటి తిరపయ ్య, దినకూలీల నాయకులు సుల్తాన్, రాధ, చింతల వెంకటమ్మ, చం ద్రమ్మ, చంద్రకళ, పద్మ, ఈశ్వరమ్మ, నాగవల్లి, మంగ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## ఇంటర్ విద్యార్థినికి సన్మానం



నేరేడుచర్ల మే 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ ద్వితీయ సంవత్స రంలో ఉత్తమ మార్కులు సాధించిన అప్పన పేట గ్రామానికి చెందిన అఖిల, స్రవంతి లను మంగళవారం కళాశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు, పెంచికలదిన్నె, కల్లూరు, జాన్ పహాడ్ పొనుగోడు, అప్పన్నపేట, అప్పిరెడ్డిగూడెం తదితర గ్రామాలలో కళాశాల సిబ్బంది విద్యార్థులకు కరపత్రాలను అందజేసి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చేరాలని విద్యార్థులను తల్లిదండ్రులను కోరారు, ఈ కార్యక్ర మాలలో ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ అధ్యాపకులు డాక్టర్ మద్ది మడుగు సైదులు, శ్రీనివాసులు, ప్రణతి, వెంకన్న, నరేందర్, సునీత, నరసింహా చారి, గణేషు, వెన్నెల, ప్రసాదు, వీరు, అపర్ణ, వీరేష్ పాల్గొన్నారు

## పులిహోర ,మజ్జిగ పంపిణీ



నేరేడుచర్ల మే 6 ప్రభాతవార్త

నేరేడుచర్లలో వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద ప్రముఖ వ్యాపారవేత్త పోలిశెట్టి వినయ్, ధనలక్షి ్మల కుమారుడు మనిష్ జన్మదిన సందర్భంగా వాటర్ పంపిణీ మజ్జిగ పంపిణీ పులిహోర పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష ్మణ్, జిల్లా పారాయణం చైర్మన్ కందిబండ వాసంతి, జిల్లా పండుగలు సాంప్రదాయాల చైర్మన్ వీరవెల్లి శ్రీలత జోన్ చైర్మన్ గెల్లి లక్షీ ్మ నరసిం హారావు వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, రేపాల ఊర్మిళ, కట్టమూరి మధు, రాచకొండ అంజయ్య మాశెట్టి సైదయ్య , గరిణె వాసు కందిబండ నాగేశ్వరరావు చందా కిషన్ వాసు, అనిల్ పాల్గొన్నారు



## నిరుపేదలకు అల్పాహారం పంపిణీ

నేరేడుచర్ల మే 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిమ్మల పాండురంగరావు సహకారంతో మంగళవారం నిరు పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూపేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సేవలందించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ సేవలందించడానికి క్లబ్ సభ్యులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నా రు, ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, మాజీ అధ్యక్షులు యడవల్లి సత్యనారాయణ రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, లయన్స్ క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కీత కనకయ్య, ఉప్పల

# గంధమల్ల రిజర్వాయర్ తో ఆలేరు సస్యశ్యామలం

*రూ.575.55 కోట్లతో అనుమతులు మంజూరి.*

**భూ సేకరణకు ప్రభుత్వం ఆమోదం**

*తుర్కపల్లి, మే 6 ప్రభాతవార్త*

ఆలేరు నియోజకవర్గానికి నీళ్లనిచ్చే తుర్కపల్లి మండలం గంధ మల్ల రిజర్వాయర్ కల సాకారం కానుంది. గంధ మల్ల రిజర్వాయర్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించింది 4.28



టీఎంసీల నుండి 1.41 టీఎంసీలకు తగ్గిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. రిజర్వాయర్ నిర్మాణ పనులకు రూపాయలు 575.55 కోట్లతో అనుమతులను సైతం మంజూరు చేసింది. ఆలేరు నియోజకవర్గంలో భూములు సస్యశ్యామలం కానున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కానుంది గంధ మల్ల వద్ద ఈ రిజర్వాయర్ను మొదట 9.36 టీఎంసీల



సామర్థంతో రిజర్వాయర్ నిర్మించాలని 2017లో అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు భూసేకరణ నిర్మాణ పనుల ప్రక్రియను ప్రారంభించింది. అయితే భారీగా 9.36 పిఎంసి లతో రిజర్వాయర్ నిర్మాణం అంటే పెద్ద ఎత్తున భూసేకరణ చేయాల్సి వచ్చింది. దీంతో మరోసారి అప్పటి ప్రభుత్వం భూసేకరణ దృశ్య రిజర్వాయర్ సామర్థ్యాన్ని 4.28 టీఎంసీలకు కుదించింది. అయినా కూడా చుట్టుపక్కల ఉన్న ముంపు గ్రామాల నుంచి నిరసన వ్యక్తం కావడంతో రిజర్వాయర్ ను 1.41 టీఎంసీల ప్రతిపాదన చేసింది. అందులో భాగంగా రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గిస్తూ తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. భూ సేకరణకు సిద్ధమైన అధికారులురిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారులు భూసేకరణకు సిద్ధమయ్యారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు భూసేకరణ ఏర్పాటలో నిబద్ధం అయ్యారు భూసేకరణకు సంబంధించి ఇటీవలే ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల



ఐలయ్య, అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డిలతో సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు. గంధ మల్ల రిజర్వాయర్ కోసం భూసేకరణ నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతంగా తగిన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ రిజర్వాయర్ వల్ల అది తక్కువ భూసేకరణ ఎలాంటి ముంపు గ్రామాలు లేకుండా 1.41 టిఎంసిల ప్రతిపాదనతో ప్రభుత్వం నిర్ణయించడంతో తగు చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్, రెవిన్యూ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు అందించారు ప్రస్తుతం ఈ రిజర్వాయర్ నిర్మాణానికి సుమారు 1000 ఎకరాల భూసేకరణ అవసరం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు .ప్రధానంగా గంధ మల్ల, వీరారెడ్డిపల్లి రెవెన్యూ నుంచి సేకరించాల్సి ఉండగా అందులో ఉన్న రిజర్వాయర్ ఫారెస్ట్ నుంచి సైతం కూడా భూసేకరణ చేపట్టనున్నారు.

## దప్పు కళాకారులను ఆదుకోవాలి

*ఆలేరు మే 6 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో డప్పు కళాకారులను ఆదుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుక కిష్టయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రాజీవ్ యువ వికాస పథకం, సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని,. 50 ఏండ్లు దాటిన ప్రతి డప్పు కళాకారునికి పెన్షన్ అందజేయాలని, కుటుంబంలో ప్రతి ఒకరికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పుట్టల కిష్టయ్య,, మాజీ వార్డు సభ్యులు పుట్టల స్వామి, నరసయ్య, సంగి రాములు, మహేష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్న జీయర్ స్వామి నుంచి తంబుర బహుమతి అందుకున్న భాగ్యలక్ష్మి





*రాజపేట, మే 6 ప్రభాతవార్త*

రాజపేటకు చెందిన హరిదాసు రేపాక భాగ్యలక్ష్మి శ్రీ చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదుగా తంబురా బహుమతి అందుకున్నారు. మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం మితఅయ్యల్ వార్ సంక్షేమ సంఘం ఆధ్వంర్యంలో తెలంగాణ నిత్య సాంప్రదాయ బృందం నిర్వహించారు. రాష్ట్రంలోని వృత్తిని నమ్ముకున్న హరిదాసులనుఎంపిక చేయగా పదిమంది హరిదాసులలో ఏకైక మహిళా హరిదాసు భాగ్యలక్ష్మి శ్రీ ఎంపికయ్యారు. దీంతో ఈ నెల 2న చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా తంబురాను అందుకని ఆశీర్వాదం పొందారు. భాగ్యలక్ష్మి శ్రీ మాట్లాడుతూ తన జీవితంలో మర్చిపో లేని బహుమతిగా సంతోషం వ్యక్తం చేశారు. తన తండ్రి మురళి వారసత్వా న్ని అందుకని రాజపేటలో ప్రతి సంవత్సరం దనుర్మాసంలో సంకీర్తన నగరంలో నిర్వహించుకుంటూ ప్రజల సంక్షేమం, గ్రామమేలుకోరుతూ కీర్తన లు తన తండ్రి తాను కలసి 60 సంవత్సరాలకు పైగా కొన సాగి స్తున్న ట్లు, ఫలితంగానే

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం



*ఆలేరు మే 6 ప్రభాతవార్త*

ఆలేరు నగర పురపాలక సంఘం 6 వ వార్డు బహదూర్ పేట దొంతుల ఎల్లేష్, యామిని నివాసం లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్ని కళ్యాణ మహోత్సవంలో మాజి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. పంబాల కళాకారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏ ఎం సీ డైరెక్టర్ కుళ్ళ సిద్దులు, మార్కెట్ కమిటీ మాజి డైరెక్టర్ కుండె సంపత్, సారాబుడ్ల వెంకట్ రెడ్డి, కుళ్ళ వెంకటేష్,,కమ్మంపల్లి శ్రీరాములు, సంగి మైసయ్య, దొంతుల లక్ష్మణ్,పల్లె మహేష్, అంకిరెడ్డి కృష్ణ, సంగి నాగరాజు, రాయపురం శేఖర్, దొంతుల సరేష్, రాములు,సుధాకర్, బాలసిద్దులు, నరేష్,ప్రశాంత్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సూపర్ చెక్

*తుర్కపల్లి, మే 6 ప్రభాత వార్త*



త్తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సూపర్ చెక్ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ జి. వీ ం ా ా ం డ ి డ పాల్గొన్నారు. అనంతరం వీరారెడ్డిపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ డి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ఐ జహంగీర్, ఏవో శ్రీ ఉమా, ఏఎస్ఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు శైలజ, శ్రీనివాస్, ఏఈఓ తిరుమలరావు, పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట



## అవసరం మేరకు రసాయనాలను వినియోగించాలి




*తుర్కపల్లి, మే 6 ప్రభాతవార్త*

అవసరాల మేరకే రసాయనాలను వినియోగించాలని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్లు చైతన్య, రమ్యశ్రీ, అరుణకుమారి, అనిలా కుమారి లు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి ,మాదాపూర్ గ్రామాల్లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని రైతు వేదికల నందు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడాలని, సాగు ఖర్చును తగ్గించాలని, రసీదులను భద్రపరచాలని, కష్టకాలంలో నష్టపరిహారాల్ని పొందాలని, సాగునీటిని ఆదా చేయాలని, భావితరాలకు అందించాలని, పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పొందాలని, చెట్లను పెంచాలని, పర్యావరణాన్ని పరిరక్షి ంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఏవో శ్రీ ఉమా, పీహెచ్డీ విద్యార్థి విక్రమ్, విశ్వవిద్యాలయ విద్యార్థులు స్వప్న, సౌమ్య, సమతి, ఏఈవోలు తిరుమల రావు, జెస్సీ, రాకేష్, దివ్య, పృథ్వీరాజ్, రైతులు పాల్గొన్నారు

## బీజెపి మండల అధ్యక్షునిగా శ్రీనివాస్ నియామకం

*తుర్కపల్లి, మే 6 ప్రభాతవార్త*



త్తుర్కపల్లి మండలం బీజెపి మండల పార్టీ అధ్యక్షునిగా మేకల శ్రీనివాస్ యాదవ్ ను నియమించారు. మండల పార్టీ అధ్యక్షునిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎల్లవేళలో అందు బాటులో ఉండి కార్యకర్తలతో సమన్వయంగా ఉండి పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు

## పార్టీల్లో కష్టపడ్డ వారికి పదవులు

*ఆలేరు మే 6 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు హరిస్తాయని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్య విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలో నియోజకవర్గస్థాయి క్రియాశీలక కార్యకర్తల సంస్థ గత సన్నాహక సమావేశంకు హాజరై ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో సంక్షేమం అభివృద్ధి వైపు దూసుకెళుతుందని, కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ,ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని,. స్థానిక సంస్థల్లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేసే సత్తా చాటాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో రాహుల్ గాంధీని ప్రధాని చేసే వరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని కోరారు. దేశంలో మోడీ చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లోఏఐసీసీ ఇంచార్జ్ పులి అనిల్, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎం ఏ జాబ్ మండల అధ్యక్షులు కొండరాజ్ వెంకటేశ్వరరాజు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, కుళ్ళ నర్సింహులు, పిక్క శ్రీనివాస్, అంగడి ఆంజనేయులు, పర్రె రమేష్, జహంగీర్, విక్రమ్, బాబా, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులంతా వినియోగించుకోవాలి

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట డివిజన్ లోని నాలుగు మండలాలలోని 306 మంది లబ్ధిదారులకు 3,06 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సూర్యాపేట రెవెన్యూ డివిజన్లోని సూర్యాపేట 143 మందికి ,పెన్పహాడ్ 55, చివ్వెంల 66 ,ఆత్మకూర్ (ఎస్) 42, ఒక్కొక్కరికి1,00,116 రూ౹౹ నిరుపేద యువతుల వివాహం కోసం అందజేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా కళ్యాణ లక్ష్మి ౖ ,షాదీ ముబారక్ చెక్కులు వచ్చిన ఆడపడుచులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆడపిల్లలు న్యూట్రిషన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, జీవనంలో ఆహారం భాగం కావాలని, ఆహారంలో అన్ని పోషకాలు లేకపోవడం వల్ల వివిధ వ్యాధులు దానిలో ముఖ్యంగా ఎనీమియా సమస్య వస్తుందని తెలిపారు. మనం ఆరోగ్యంగా ఉంటే భావితరాలు కూడా ఆరోగ్యంగా ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. గర్భిణీలు ఏఎంసి రిజిస్ట్రేషన్ చేయాలని, వారికి అంగన్వాడీల ద్వారా పోషక ఆహారాలు అందాలని, ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు టీకాలు టైం ప్రకారం వెఘుంచాలని కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే డెలివరీలు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం తెలంగాణ టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలలో వివాహాలు చేయుటకు ఆర్థికంగా చేయూత ఇవ్వాలని ప్రభుత్వం1,00, 116 రూపాయలు కళ్యాణ లక్ష్మి ౖ షాదీ ముబారక్ కింద అందజేస్తుందని ఈరోజు సూర్యాపేట డివిజన్లో 306 మందికి చెక్కులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని ఉచిత



బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్, ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలు మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, త్వరలోనే అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేయనున్నట్లు టూరిజం చైర్మన్ పేర్కొన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 3500 మందికి ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం సూర్యాపేట శాసనసభ్యులు గుంటకడ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ పేద ఆడపిల్ల పెళ్లికి ఒక లక్ష 116 రూపాయలు అందించడం ప్రపంచంలోనే ఏ రాష్ట్రంలో లేదని ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే కళ్యాణ లక్ష్మి ౖ షాదీ ముబారక్ ద్వారా నిరుపేద కుటుంబాలకు సహాయం అందిస్తున్నారని తెలిపారు .గతంలో ఈ పథకం ద్వారా 50 వేల రూపాయలు అందించే వారిని ఆలోచించి దీనిని 1,00, 116 రూపాయలుగా పెంచి ఇవ్వడం జరుగుతుందని, ఈ పథకం అన్ని వర్గాల పేద ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి విషయంలో ఆలోచించి పేద ప్రజలకు పలు పథకాలు ప్రవేశపెట్టి తమ వంతు సహాయం అందిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్ ,సూర్యాపేట తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, పెన్పాడు తహసిల్దార్ లాలు, ఆత్మకూరు తాసిల్దార్ హరి కిషోర్ శర్మ, చివ్వంల తాసిల్దార్ కృష్ణయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దుబాయ్ పర్యటన ముగించుకుని వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని కలిసిన నాయకులు..



నూతనకల్.. మే 06 ప్రభాత వార్త

..దుబాయ్ పర్యటన ముగించుకొని తన స్వగ్రామానికి చేరుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యా ర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంౘక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్,మండల యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్,ములకలపల్లి గణేష్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మద్దిరాల/ మే 6: ప్రభాతవార్త

:ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నిర్వహించే వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి కాట్ల రవికుమార్ అన్నారు. మండల పరిధిలో జడ్పీ పాఠశాల మద్దిరాల, ముకుందాపురంలో వేసవి శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల బడి ఈడు గల పిల్లలందరూ వేసవిలో ప్రభుత్వ పాఠశాల శిబిరంలో నిర్వహించే ఆటలు, పాటలు, డాన్స్, మెడిటేషన్, స్పోకెన్ ఇంగ్లీష్, కుట్లు అల్లికలు, వివిధ రంగాల్లో శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మేడిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఇందిరా, శోభారాణి, రాజేశ్వరి, రజిత, కర్ణాకర్, సురేష్ సిఆర్పి శ్రీనివాస్, పాల్గొన్నారు.




## డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



డ్రగ్స్ నిర్మూలన, డ్రగ్స్ వినియోగం వల్ల అనర్థాల గురించి ప్రజల్లో, యువతలో అవగాహన కల్పిస్తున్న గోరంట్ల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ ను సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సన్మానించి అభినం దించారు. ఎస్పి మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు, ప్రస్తుత సమాజంలో యువత బాగా డ్రగ్స్ బారిన పడుతున్నారు, యువతను ఈ డ్రగ్స్ మహమ్మారి నుండి రక్షి ంచడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని కోరారు. ప్రభాకర్ గారూ విద్యార్థులకు విద్య నేర్పుతు తనకున్న సమయాన్ని డ్రగ్స్ నిర్మూలన కోసం ఉపయోగిస్తున్నారు అన్నారు. ఎవ్వరూ కూడా డ్రగ్స్ ను వినియోగించవద్దు అన్నారు, డ్రగ్స్ వాడితే యువత వారి భవిష్యత్తును కోల్పోతారు అన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి వాటిని సమాజం నుండి నిర్మూలించాలని అని కోరారు. డ్రగ్స్ రవాణా, వినియోగం లాంటి వాటిపై పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## బాల్యంలోనే ఉత్తమ సంస్కారాలు నేర్పించాలి

సూర్యాపేట టౌన్, మే 6, ప్రభాతవార్త:

భావి పౌరులైన చిన్నారులకు తల్లిదండ్రులు బాల్యంలోనే చదువుతోపాటు ఉత్తమ సంస్కారాలు నేర్పించాలని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు ఎన్.సి.హెచ్ వేణుగోపాలాచార్యులు అన్నారు. దేవాలయాలు ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన బాలల ఆధ్యాత్మిక ,వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతుల ముగింపు ఉత్సవంలో వారు ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ శ్రీరాముని జీవితం ఆధారంగా చిన్నారులకు నైతిక మానవతా విలువలు నేర్పించాలని కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ మీలా మహదేవ్ గారి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో శిక్షణ తరగతుల కన్వీనర్లు నాగవల్లి ప్రభాకర్ పర్వతం శ్రీధర్ లు మాట్లాడుతూ 12 రోజులపాటు జరిగిన ఈ తరగతిలో విద్యార్థులకు ఇతిహాస కథలు, వ్యక్తిత్వ వికాసం ,యోగ, భజనలు ఆటలు, హనుమాన్ చాలీసా, భగవద్గీత మొదల విషయాల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందని ప్రతిరోజు సగటు 80 మంది



సూర్యాపేట



వార్త

## పోలీస్ కుటుంబానికి ఆర్థిక చేయూత

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ ఇటీవల ఆకాల మరణం చెందారు. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందని, కుటుంబాలను పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని ఎస్పి తెలిపారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు, పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు , సెప్షల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, బరోసా సెంటర్ మహిళా ఎస్సై మోనిక, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సఖి కేంద్రాన్ని సందర్శించిన ఉమెన్ కమిషన్ సభ్యురాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



స్థానిక సూర్యాపేట పట్టణంలో ఉమెన్ కమిషన్ సభ్యురాలు కొమ్ము ఉమాదేవి సఖి కేంద్రాన్ని మంగళవారం సందర్శించడం జరిగింది. ఉమెన్ కమిషన్ నుండి సఖి కేంద్ర సర్వీసులకు సంబందించిన ఫార్మాట్ విడుదల చేశారు.ఫార్మాట్ లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కే.నర్సింహారావు తో కలిసి సఖి కేంద్రానికి సంబందించిన కేసుల వివరాలు తదితర అంశాలపై పరిశీలన చేశారు. ఉమెన్ కమిషన్ విడుదల చేసిన ఫార్మాట్ ను వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హేమలత జిల్లా మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య సఖి కేంద్రం కౌన్సిలర్ శైలజ మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్ సఖి సిబ్బంది మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాస పథకానికి సివిల్ స్కోర్ పెట్టడం సరికాదు

.నూతనకల్.. మే 06 ప్రభాత వార్త.

. రాజీవ్ యువ వికాస పథకానికి సివిల్ స్కోర్ పెట్టడం సరికాదని బిఆర్ఎస్ యూత్ నాయకులు ఉప్పుల వీరు యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ యువతను అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం యువతను నిండా ముంచుతు ందని,రాజీవ్ యువ వికాసం పథకంతో యువత అందరిలో అనేక ఆశలు రేకెత్తించి గందరగోళానికి గురి చేస్తుందని అన్నారు.రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు లబ్ధి చేకూరుస్తామని చెప్పి నేడు యువ వికాసం పథకం లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చేయాలంటే సివిల్ స్కోర్ తప్పనిసరిగా ఉండాలని మెలిక పెట్టడం విడ్డూరంగా ఉందని, దీనిని యావత్ తెలంగాణ యువత తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. యువతకు చేయూతనందించాలనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారునికి మొదట నిర్ణయించిన విధివిధానాల ద్వారానే యువ వికాసం పథకాన్ని వర్తింపజేసి,లబ్ధిదారులు ఎంచుకున్న యూనిట్ ప్రకారంగా రుణాన్ని అందించి ఆర్థికంగా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా మరింత బలోపేతం చేయాలని

## డిసిసి అధ్యక్షులు సంజీవరెడ్డి

చౌటుప్పల్, మే 6 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు సరైన సమయంలో సముచిత స్థానం లభిస్తుందని డిసిసి అధ్యక్షులు అందెం సంజీవరెడ్డి, జిల్లా పార్టీ ఇంచార్జీలు పులి అనిల్, ధన్వంతిలు అన్నారు. లక్కారంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా మరింత బలోపేతం చేయడం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. స్థానిక కమిటీలను టి.పిసిసి నిర్వహిస్తుందని, ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలకు సముచిత గౌరవం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిల్లో ఇంటింటికి చేరవేసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిగా చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేయాలన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ,



మండల అధ్యక్షులు బోద దేవేందర్, కరంటోతు శ్రీను, సుర్వి నర్సింహా, నియోజకవర్గ సమన్వయ కర్త పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, మాజీ ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, వాంకుడతు బుజ్జి నాయక్, జక్క జంగారెడ్డి, చెన్నగోని అంజయ్యగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, కొయ్యడ సైదులుగౌడ్, బక్క శ్రీనాథ్, ఊదరి నర్సింహా, ఢిల్లీ చంద్రకళ, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, చౌటుప్పల్, నారాయణపురం బ్లాక్ కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ప్రత్యేక అధికారి భీంసింగ్

సంస్థాన్‌నారాయణపురం, మే 6 ప్రభాతవార్త

వేసవి శిక్షణా తరగతులను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఇంటర్‌మీడియట్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రత్యేక అధికారి భీంసింగ్ అన్నారు. ఇంటర్‌మీడియట్ విద్యా మండలి కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు నారాయణపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. రానున్న విద్యా సం.రంలో అడ్మిషన్లు పెంచాలన్నారు. బస్సులు లేని రూట్స్‌ను గుర్తించి ప్రభుత్వ అధికారుల



సహకారంతో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.మాతేశ్వరీ, అధ్యాపకులు ముత్యాలు, జనార్ధన్, రమేష్, నరసింహారావు, లక్ష్మీనర్సింహా, మాధవి, శారద, మహేశ్వరీ, జావెద్ తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

చౌటుప్పల్, మే 6 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చౌటుప్పల్, లింగారెడ్డిగూడెం, లక్కారం, తంగడపల్లి, లింగోజిగూడెం గ్రామాలకు చెందిన 11 మంది లబ్దిదారులకు మంజూరు అయిన చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, నియోజవకర్గ సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, మొగుదాల రమేష్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎండి.గౌస్, బొంగు జంగయ్యగౌడ్, కొయ్యడ సైదులుగౌడ్, ఎండి.బాబా షరీఫ్, సందగళ్ల విజయ సతీస్‌గౌడ్, బత్తుల విప్లవ్‌కుమార్, వర్కాల రవి, గోశిక వినయ్, గోశిక రవి, ఊడుగు రమేష్‌గౌడ్, ఆవుల ఏసు, జానీబాబు, కేతరాజు అచ్చయ్య, పందుల రాజేష్, ఊదరి నర్సింహా, బండమీది వెంకటేశం తదితరులున్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి



చౌటుప్పల్, మే 6 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు మెరుగైన వసతులు కల్పించాలని ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మంగళవారం ఆయన పెద్దకొండూరు, మసీదుగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డితో కలిసి పర్యటించి పరిశీలించారు. ధాన్యం కాంటాలు చేస్తున్న తీరు, కాంటాలు చేసిన తర్వాత మిల్లర్లకు ఎగుమతి, రైతులకు కల్పిస్తున్న వసతులు తదితరాలను సమీక్షించారు. కాంటాలను మరింత వేగవంతం చేయాలని, వేసవిని, వర్షాలను దృష్టిలో పెట్టుకుని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కాటెపల్లి నవీన్‌గౌడ్, బోయ వెంకట్, పబ్బు శ్రీకాంత్, ఎండి.గౌస్‌ఖాన్, మాజీ ఎంపిటిసి బద్దం కొండల్‌రెడ్డి, ఆయా గ్రామాల రైతులు తదితరులున్నారు.




# పూర్వవిద్యార్థుల సమ్మేళనం లో గురువులకు పాద పూజోత్సవం

హాలియా, ప్రభాతవార్త, మే 6:



అనుముల మండలం హాలియా లోని నిర్మల ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి 2000 సంవత్సరపు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులందరూ తమ తమ స్నేహితులను కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు., ఆనాటి అల్లరిని గుర్తు చేసుకున్నారు. ఇప్పటి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని బాల్యపు స్మృతులను అన్నిటిని నెమరు వేసుకున్నారు. పాఠశాల ప్రాంగణం అంతా తిరిగి చూసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకున్నారు. అలనాటి మధురస్మృతులను, సరదా ఆటలను ఎన్నింటినో తలుచుకొని భావోద్వేగానికి గురయ్యారు. , సహపంక్తి భోజనాలు చేశారు. సరదా ఆటలు ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించి, అక్షర జ్ఞానంతో తమ భవితకు పునాదులు వేసిన గురువులను ఆహ్వానించి, పాద పూజ చేసి, గొప్పగా సన్మానించి, గురువులపై తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఎంతో విధేయతతో, గొప్ప మనసు కలిగి, ఉన్నత శిఖరాలను చేరిన తమ తమ విద్యార్థులను చూసి గురువుల కళ్ళు ఆనంద భాష్పాలు వర్షించాయి. తమ కళ్ళముందే చిన్ని మొక్కలు వంటి విద్యార్థులు పెరిగి పెద్దయి వృక్షాలుగా ఇలా ముందట కనిపిస్తుంటే మనసు నిండి పోయిందని, ఇంతకన్నా మాకేం కావాలని, మా జీవితం ధన్యమైందని, గురువులంతా ముక్తకంఠంతో, ఆనందం వ్యక్తపరిచారు. తమ గురువులను సగౌరవంగా సత్కరించుకున్న విద్యార్థులు రోజంతా ఎంతో సంతోషంగా గడిపారు.ఇట్టి కార్యక్రమం లో ఉపాధ్యాయులు సిస్టర్ విల్మా, సిస్టర్ మాణిక్యమ్మ, వి. వెంకటేశ్వరరెడ్డి, చెన్ను వెంకటేశ్వర్ రెడ్డి,పి ఇ టీ దోమినిక్, సత్యనారాయణ, రాములు,సయ్యద్ ఖమృద్ధిన్,విజయ, జయ, విజయజ్యోతి, లిల్లీ, నిర్మల మరియు2000 సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులందరు పాల్గొన్నారు.

# చింతపల్లి గ్రామంలో దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి

పెద్దవూర, మే 6 ప్రభాతవార్త

మండలంలోని చింతపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి కంచర్ల రవీందర్ రెడ్డి భార్య కంచర్ల పూలమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న పాల్గొన్నారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, చింతపల్లి మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కంచర్ల రవీందర్ రెడ్డి అల్లుడు పున్ రెడ్డి రవీందర్ రెడ్డి,కర్నాటి మల్లారెడ్డి, సుంకిరెడ్డి నరసింహారెడ్డి, కంచర్ల సత్యనారాయణ రెడ్డి,గాలి సైదిరెడ్డి,కంచర్ల రవీందర్ రెడ్డి,కర్నాటి వినోద్ రెడ్డి, పున్ రెడ్డి వెంకటరెడ్డి,మేకల అనిల్ కుమార్,చామల మధుసూదన్ రెడ్డి,అబ్దుల్ కరీం,గజ్జల శివారెడ్డి మరియు చింతపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ రోడ్డు పనుల పరిశీలన

ఆత్మకూరు(ఎం) మే 6 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో జరుగుతున్న డబుల్ రోడ్డు పనులను ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మెయిన్ రోడ్డు నుండి అంగడి వరకూ రోడ్డు మధ్య నుంచి రెండు వైపులా 18,18 ఫీట్ల సీసీ రోడ్డు పనులను నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు ఆదేశించారు. అలాగే మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించి అనంతరం చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, రాజా మాజీ సర్పంచ్ జన్నాయి కోడే నగేష్, కాజా మాజీ



జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ ఉపసర్పంచ్ నవ్య భాస్కర్, పోతగాని మల్లేశం గౌడ్, ముద్దసాని సిద్ధులు గౌడ్, ఎద్దు వెంకన్న, నోముల యాదగిరి, జన్నాకోడె యుగేందర్, ఎలగందుల మహేష్, చిత్తర్ల అనిల్, యాదగిరి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.


# త్వరలోనే నట్టల నివారణ మందులను పంపిణీ చేస్తాం

## వార్తా ప్రభావం

## రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ మల్లేశ్వరి

భువనగిరి, మే 7 ప్రభాతవార్త

: మూగజీవాలకు నట్టలనివారణ మందులను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు తీసుకుంటున్నామని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ మల్లేశ్వరి అన్నారు .పశువైద్య శాఖలో పత్తలేని నట్టల నివారణ మందులు అనే శీర్షికతో వార్త లో సోమవారం ప్రచురితమైన ప్రత్యేక కథనానికి ఆమె స్పందించారు. గత మూడేళ్లుగా నట్టల నివారణ మందులు సరఫరా లేని విషయం వాస్తవమేనని, త్వరలోనే 2025 26 ఆర్థిక సంవత్సరంలో అందుకు సంబంధించిన బడ్జెట్ విడుదల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరిగిందని ,త్వరలోనే గ్రామాల వారీగా జీవాలకు నట్టల



నివారణ మందులను తాగించేందుకు ఏర్పాట్లు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# తూనికలు, కొలతల పట్ల జాగ్రత్త ఉండాలి

రామన్నపేట, మే6 ప్రభాతవార్త

వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసిన సందర్భంలో తూనికలు, కొలతల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా తూనికల కొలతల అధికారి కే .వెం కటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు తూనికలు కొలతలలో మోసాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు ధ్రువీకరించని తూనికల బాట్లను, తరాజులను, అలాగే తూకం యంత్రాలను వినియోగించరాదని స్పష్టం చేశారు. ఏదైనా వస్తువును కొనుగోలు చేసినప్పుడు తూకంలో అనుమానం ఉంటే వేరే కాంటపై తూకం వేసుకొని సరిచూసుకోవాలని



తేడాలుంటే నిగ్గదీసి అడగాలని వారు సూచించారు. ఇలాంటి విషయాల్లో సంబంధిత స్థానిక అధికారులను వెంటనే సంప్రదించి ఫిర్యాదు చేయాలని వారు తెలిపారు.

# పదవ తరగతి బంగారు భవిష్యత్తుకు పునాది

రాజాపేట మే 6 ప్రభాతవా ర్త

రాజాపేట మండలం కుర్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా మంగళవారం మండల విద్యాధికారి చందా రమేష్ అభినందించారు. కుర్రారం పాఠశాల లో 523 మార్కులతో మొదటి స్థానం లో ఉన్న ఎర్రగుంట అంజలి , 470 మార్కులతో రెండవ స్థానం లో ఉన్న కల్పగూ రి అభినవ్ ను తల్లిదండ్రులను అభినందించి వారికి దుశ్శాలువాలతో సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ కుర్రారం పాఠశాల మండలంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని రాష్ట్రస్థాయిలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల కోసం మొట్టమొదటగా ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి విజయం సాధించిందని ఉదయం నాలుగున్నర గంటలకే విద్యార్థినీ విద్యార్థుల్ని వేకప్ కాల్ ద్వారా నిద్రలేపి రోజువారి స్టడీ అవర్ లను తీసుకోవడం విద్యార్థినీ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం పాఠశాల విద్యార్థులందరినీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు దత్తత తీసుకొని వ్యక్తిగత శ్రద్ధ వహించడం ఈ ఫలితాలకు మూల కారణమని ఈ కార్యక్రమం రాష్ట్రం మొత్తానికి ఆదర్శనీయమని ఇదే విషయాన్ని నేను జిల్లా కలెక్టర్, డిఈవో దృష్టికి తీసుకెళ్లి మిగిలిన అన్ని పాఠశాలలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టడం గురించి ఆలోచన చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ జిల్లా ప్రభాకర్ గారు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బొందుగుల మాట్లాడుతూ కష్టపడితే ఫలితం ఉంటుందని ఈరోజు సరైన ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాభినందనలు తెలుపుతూ ఈ విజయం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అందరూ సమిష్టిగా కష్ట పడడంవల్ల విజయం సాధించార ని తెలియజేశారు పాఠశాల



ప్రధానోపాధ్యాయులు జీ కోటి రెడ్డి గారు ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులందరికీ శుభాభినందనలు తెలియజేస్తూ పదవ తరగతి తమ బంగారు భవిష్యత్తుకు మొదటి మెట్టని పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత ఉంటే ఒక జీవితంలో ఒక మంచి జీవితానికి పునాది పడ్డట్టే అని పదవ తరగతిలో నూటికి నూరు శాతం డిస్టింక్షన్ (70 శాతం మార్కుల కంటే ఎక్కువ) రావడం హర్షనీయం అని ఈ ఫలితాల సాధనలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల భాగస్వామ్యమును కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉన్నతమైన ఎత్తుకెదిగి తమ తల్లిదండ్రులకు ఊరికి పాఠశాలకు మన దేశానికి సేవ చేయాలని వారి భవిష్యత్తు గొప్పగా ఉండాలని ఇంత గొప్ప రిజల్ట్ సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నంద శ్రీలత మల్లేష్ పాఠశాల ఉపాధ్యాయులు

# ల్.ఆర్.ఎస్ వసూలులో సూర్యాపేట మున్సిపాల్టీ ముందంజ

సూర్యాపేట టౌన్, మే 6, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ ఆర్ ఎస్ )లో 25!! రాహితి ఫీజు వసూలులో జిల్లాలో సూర్యాపేట మున్సిపాల్టీ ముంద ంజలో వున్నదని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ తెలిపారు.. సూర్యాపేట మున్సిపాల్టీలో 35633 మంది ఎల్ ఆర్ ఎస్ కు దరకాస్తు చేయగా 31940 మందికి ఫీజ్ ఇంటిమేషన్ ఇవ్వగా 6585 మంది ఫీజు చెల్లించుట జరిగింది అని దానిలో భాగంగా ఫీజు 20 కోట్ల 75 లక్షలు వసూలు చేయుట జరిగి జిల్లాలో మొదటి స్థానంలో వున్నదని తెలిపారు.. ఇప్పటి వరకు ఎల్ ఆర్ ఎస్ నిబంధనల మేరకు 2472 మందికి ప్రొసిడింగ్ లు జారీ చేయుట జరిగింది అన్నారు. ఎల్ ఆర్ ఎస్ నిబంధనలు అనుసరించి అర్హత వున్న వారికీ కూడా దశల వారీగా ప్రొసిడింగులు జారీ చేయుట జరుగునన్నారు. లబ్ధి దారులు తమ ఫైల్ ప్రొసెస్ కొరకు www సిటిజన్ లాగిన్ లో చూసుకొని ప్రొసిడింగ్ నేరుగా పొందువొచ్చన్నారు..

# అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

రాజాపేట మే 6 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధన లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం రాత్రి రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తో కలిసి ఆయన ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ బొడ్డుల మోనిక నగేష్, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, ఆలేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు ఇంజ నరేష్, నమిల కేదారి, గౌటే లక్ష్మణ్, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్, రఘునాథపురం రమేష్, కళ్లెం పాండు, బొంతు సుధాకర్, రంగా నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సిసి రోడ్డు ను ప్రారంభించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువాతో సత్కరించి కార్యక్రమానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరినీ నీరటి బాల నర్సయ్య ఆధ్వర్యంలో చేనేత శాలువాలతో సత్కరించారు. అంతకుముందు బసంతాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెండు భాస్కర్ రెడ్డి భార్య స్వప్న మృతి చెందగా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి భాస్కర్ రెడ్డిని పరామర్శించారు. పుట్టగూడెం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్ అనారోగ్యంతో బాధపడుతుండగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శించారు

# బిల్లులు వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలి : అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

రాజాపేట, మే 6 ప్రభాతవా ర్త

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల విక్రయిస్తున్న ధాన్యం బిల్లులు వెంటనే మంజూరి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. మంగళవారం రాజాపేట మండలంలోని రేణిగుంట బేగంపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించారు తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, సెక్రెటరీ సిల్వేరు శేఖర్ గౌడ్ ల ద్వారా వివరాలు అడిగి తెలుసుకుని నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ట్రక్ షీట్లు వెంటనే అందించాలని బిల్లులు త్వరగా మంజూరి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తాగునీటి వసతి ఏర్పాటు చేసి గుడారాలు తప్పకుండా కేంద్రాల వద్ద ఉంచాలని తెలిపారు. రాయగిరి శివ రైస్ మిల్ యాజమాన్యం ట్రాక్టర్ల ధాన్యం తీసుకోవడంలేదని అడిషనల్ కలెక్టర్ దృష్టికి రాగా వెంటనే ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, ఆర్ఐలు రమేష్, నర్సింలు, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామిరెడ్డి, బోళ్ల మురళీధర్ రెడ్డి, పోసుకొండ కిష్టయ్య, బూర్గు నర్సి రెడ్డి, సీఈవో సిల్వర్ శేఖర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి

### అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి

ఆత్మకూరు(ఎం) మే 6 (ప్రభాతవార్త):

భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం తీసుకువచ్చిందని అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ఆత్మకూరు(ఎం) మండలాన్ని ఎంపిక చేసిన నేపథ్యంలో మంగళవారం మండలంలోని రహీంఖాన్ పేట, రాఘవాపురం గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా రహీంఖాన్ పేటలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ భూమిపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తుందన్నారు. కోర్టు కేసులతో పాటు భూ వివాదాలు లేని భూ సమస్యలను సదస్సులోనే తక్షణమే పరిష్కరించనున్నట్లు తెలిపారు. రైతులు తమ భూ సమస్యలను దరఖాస్తు ఫారాలలో వివరిస్తూ రాసిన దరఖాస్తులను సదస్సులోనే అందివ్వాలని తెలిపారు. ఈ చట్టం అమలుతో ధరణి చట్టానికి ముందున్న సాదా బైనామా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి రానున్నదన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే తహసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని



అన్నారు. ఈనెల 15 వరకు మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో నిర్వహించనున్న క్షేత్రస్థాయి విచారణకు వచ్చే రెవెన్యూ బృందాలకు రైతులు సహకరించాలని సూచించారు. రెండవ రోజు సదస్సులో రహీంఖాన్ పేటలో 30, రాఘవపురంలో 4 దరఖాస్తులు రైతుల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజారాం, ఆత్మకూర్(ఎం) తాసిల్దార్ వి లావణ్య, వలిగొండ ఇంచార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సఫియోద్దీన్, ఆర్ఐ మల్లికార్జున్ రావు, పాండు, సర్వేర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయి. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంబంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికోద్యమం మీద, కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుంది. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికోద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందన్నారు. రైతాంగం పోరాటం సందర్భంగా ఇచ్చిన ఈ ఒక్క హామీని నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు. స్వామినాథన్ సిఫారసులు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి రోజురోజుకు నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. రెండు పూటలా ఉపాధి కార్మికులు హాజరు వేయాలని నిబంధన మూలంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చేశారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇచ్చి ప్రతి కుటుంబానికి 200 రోజులు పనులు కల్పించాలన్నారు. కార్మిక ఐక్య పోరాటలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన మే 20 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతి కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, తెలంగాణ రైతు జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి పాల్గొన్నారు.



# కొత్త చట్టాలు రద్దు చేసేంత వరకు ఉద్యమం

### -20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### -రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్, దేవేందర్‌రెడ్డి,

మిర్యాలగూడ, మే 6 (ప్రభాతవార్త

ఈనెల 20న జరిగే దేశ వ్యాప్తంగా కార్మికుల సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు,ఎఐటియూసి రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్, పల్లా దేవేందర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారంస్థానిక సిఐటియు కార్యాలయంలో అఖిలపక్ష కార్మికుల సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా నాలుగులేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. కార్మికులను శ్రమ దోపిడికి గురి చేసికార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు తీసుకొస్తున్నారన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు కొత్త చట్టాలురద్దు చేసేందుకు పెద్ద ఎత్తున ఉద్యమించాలన్నారు. సిఐటియు జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తిఅధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, నాయకులు పాపిరెడ్డి, రామచంద్రు, ఎఐటియూసి జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎండి సయీద్, టిఆర్ఎస్‌కేవి జిల్లానాయకులు దుండిగాల అంజయ్య, టిఎన్‌యుసి జిల్లా నాయకులు అంజిబాబుయాదవ్, కేశవులు, లింగానాయక్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వాడపల్లి రమేష్, విజయలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, నిరంజన్, హైమాద్, చోటు, దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ సాగుపై రైతులకు అవగాహన


సంస్థాన్‌నారాయణపురం, మే 6 (ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్న అంశంపై వ్యవసాయంలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎరువుల వాడకం, సస్యరక్షణ, భూసారం పరిరక్షణకు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. వర్షపు నీటి వినియోగం, నీటి ఆదా తదితర అంశాలపై సమీక్షించారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన సమయంలో రశీదు తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, దేవాలయ అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ దోడ యాదిరెడ్డి, ఎంఎసి డైరెక్టర్ బిక్యా నాయక్, రఘు, శాస్త్రవేత్తలు డా॥ఎల్.కృష్ణ, డా॥స్పందన భట్, వ్యవసాయ శాఖ అధికారిణి కె.వర్షిత, విస్తరణ అధికారులు తదితరులున్నారు.

# ఎర్రబెల్లిలో చెరువును పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిడమనూరు (ప్రభాతవార్త మే6



నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామపంచాయతీలోని సేనగ కుంట ఆయకట్టు పెంచాలని రైతులు విజ్ఞప్తి చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రైతులు లో లెవల్ ద్వారా నీరు అందించాలని కోరారు. కొంతమంది రైతులు చెరువును కబ్జా చేశారని కలెక్టర్ ఫిర్యాదు ఇస్తే చెరువును పరిశీలించడానికి వచ్చారని అన్నారు. రైతులు చెరువును కబ్జాకు గురి చేస్తే కఠినమ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తాసిల్దార్ కృష్ణయ్యను ఆదేశించారు. రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని కలెక్టర్ అన్నారు. ఆమె వెంట డిప్యూటీ కలెక్టర్ అమిత్ నారాయణ, తాసిల్దార్ కృష్ణయ్య, సీనియర్ అసిస్టెంట్ సందీప్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

### -రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మట్టయ్య

మిర్యాలగూడ, మే 6 (ప్రభాతవార్త

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఎంసిపిఐ(యూ) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్‌మద్దికాయల ఓంకార్ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులువస్కుల మట్టయ్య అన్నారు. మంగళవారం స్థానిక రాజీవ్ గాంధీవిగ్రహం వద్ద పార్టీ జిల్లా కమిటి అధ్వర్యంలోశతజయంతి వార్షికోత్సవ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మజిల్లా సహాయకార్యదర్శి పోతుగంటి కాశీ, దీరావత్ మోహన్‌నాయక్‌తో కలిసి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండజిల్లా ఆత్మకూరు మండలం ఏపూరి గ్రామంలో జన్మించిన మద్దికాయల ఓంకార్ స్ఫూర్తి నేటి యువతకు అదర్శమన్నారు. అయన త్యాగాలను స్మరించుకుంటూ ఈనెల 12న వరంగల్ జిల్లా వాచాపూర్‌లో రాష్ట్ర కమిటి అధ్వర్యంలో శతజయంతి వార్షికోత్సవాల సభ ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, కిరణ్, ఇమ్మానియేల్, రవి, వీరన్న, సందీప్, శారద, సాలమ్మ, శ్రీనునాయక్, మచ్చ సైదులు, దోరేపల్లి కాశయ్య, రమేష్, జానకీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ..పదవ తరగతి బంగారు భవిష్యత్తుకు పునాది

*రాజాపేట మే 6 ప్రభాతవార్త*

రాజాపేట మండలం కుర్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా మంగళవారం మండల విద్యాధికారి చందా రమేష్ అభినందించారు. కుర్రారం పాఠశాల లో 523 మార్కులతో మొదటి స్థానం లో ఉన్న ఎర్రగుంట అంజలి , 470 మార్కులతో రెండవ స్థానం లో ఉన్న కల్పగూ రి అభినవ్ ను తల్లిదండ్రులను అభినందించి వారికి దుశ్శాలువాలతో సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ కుర్రారం పాఠశాల మండలంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని రాష్ట్రస్థాయిలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల కోసం మొట్టమొదటగా ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి విజయం సాధించిందని ఉదయం నాలుగున్నర గంటలకే విద్యార్థినీ విద్యార్థుల్ని వేకప్ కాల్ ద్వారా నిద్రలేపి రోజువారి స్టడీ అవర్ లను తీసుకోవడం విద్యార్థినీ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం పాఠశాల విద్యార్థులందరినీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు దత్తత తీసుకొని వ్యక్తిగత శ్రద్ధ వహించడం ఈ ఫలితాలకు మూల కారణమని ఈ కార్యక్రమం





రాష్ట్రం మొత్తానికి ఆదర్శనీయమని ఇదే విషయాన్ని నేను జిల్లా కలెక్టర్, డిఈవో దృష్టికి తీసుకెళ్లి మిగిలిన అన్ని పాఠశాలలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టడం గురించి ఆలోచన చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ జిల్లా ప్రభాకర్ గారు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బొందుగుల మాట్లాడుతూ కష్టపడితే ఫలితం ఉంటుందని ఈరోజు సరైన ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాభినందనలు తెలుపుతూ ఈ విజయం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అందరూ సమిష్టిగా కష్ట పడడంవల్ల విజయం సాధించార ని తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ కోటి రెడ్డి గారు ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులందరికీ శుభాభినందనలు తెలియజేస్తూ పదవ తరగతి తమ బంగారు భవిష్యత్తుకు మొదటి మెట్టని పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత ఉంటే ఒక జీవితంలో ఒక మంచి జీవితానికి పునాది పడ్డట్టే అని పదవ తరగతిలో నూటికి నూరు శాతం డిస్టింక్షన్ (70 శాతం మార్కుల కంటే ఎక్కువ) రావడం హర్షనీయం అని ఈ ఫలితాల సాధనలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల భాగస్వామ్యమును కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉన్నతమైన ఎత్తుకెదిగి తమ తల్లిదండ్రులకు ఊరికి పాఠశాలకు మన దేశానికి సేవ చేయాలని వారి భవిష్యత్తు గొప్పగా ఉండాలని ఇంత గొప్ప రిజల్ట్ సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నంద శ్రీలత మల్లేష్ పాఠశాల ఉపాధ్యాయులు బి. పరమేష్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

*రాజాపేట మే 6 ప్రభాతవార్త*

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధన లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం రాత్రి రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తో కలిసి ఆయన ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. కరాటే బాలు (నీరటి బాల నరసయ్య) సభా అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ





బొద్దుల మోనిక నగేష్, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, ఆలేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు ఇంజ నరేష్, నమిల కేదారి, గౌటే లక్ష్మణ్, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్, రఘునాథపురం రమేష్, కళ్లెం పాండు, బొంతు సుధాకర్, రంగా నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సిసి రోడ్డు ను ప్రారంభించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువాతో సత్కరించి కార్యక్రమానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరినీ నీరటి బాల నర్సయ్య ఆధ్వర్యంలో చేనేత శాలువాలతో సత్కరించారు. అంతకుముందు బసంతాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెండు భాస్కర్ రెడ్డి భార్య స్వప్న మృతి చెందగా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి భాస్కర్ రెడ్డిని పరామర్శించారు. పుట్టగూడెం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్ అనారోగ్యంతో బాధపడుతుండగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శించారు

# వంగూరుకు జాతీయ సేవరత్న అవార్డు ప్రదానం

*తల్లాడ, మే 6ప్రభాతవార్త*

తల్లాడ మండలం నూతనకల్ గ్రామానికి చెందిన వంగూరు వెంకటేశ్వరరావుకు జాతీయ సేవరత్న అవార్డు దక్కింది. మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఈ అవార్డును ప్రదానం చేసింది. ఆ సంస్థ ద్వితీయ వార్షకోత్సవ వేదికల సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ క్యాంప్ కార్యాలయం మంగళవారం ఈ అవార్డును వంగూరుకు





అందచేశారు. వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికీ అవార్డులు ప్రదానం చేశారు. ఆకాంక్ష స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులుగా వంగూరు వెంకటేశ్వర్లు అనేక సంవత్సరాలుగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈయన సేవ కార్యక్రమాలను పలువురు నాయకులు, మేధావులు కూడా ప్రశంసించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఏ దిక్కులేని వారిని, వృద్దులు, నిరుపేదలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, నిరుపేద విద్యార్థులకు అయన సేవలు అందించారు. వంగూరుకు జాతీయ సేవ రత్న అవార్డు ప్రదానం చేయడం పట్ల పలువురు మిత్రులు, గ్రామస్తులు హర్షం



వ్యక్తంచేస్తున్నారు. జరిగింది ఈ కార్యక్రమంలో హైమావతి ,కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు

# లక్ష బస్తాల ధాన్యం కొనుగోలు
## మరో లక్ష బస్తాల ధాన్యం నిల్వ
## మూడు లక్షల బస్తాల ధాన్యం టార్గెట్



*రాజాపేట, మే 6 ప్రభాతవార్త*

రైతుల నుండి మూడు లక్షల బస్తాల ధాన్యం కొనుగోలు టార్గెట్ గా ఐకెపి కేంద్రాలు కొనసాగుతున్నాయి. రాజపేట మండలంలోని 17 ఐ కేపి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ఇప్పటివరకు లక్ష బస్తాల ధాన్యం కొనుగోలు జరిగింది. మరో లక్ష బస్తాల 400 ధాన్యం కుప్పలు కేంద్రాలలో తూకానికి సిద్ధంగా ఉండగా, దిగుమతి ఆలస్యం కారణంగా ధాన్యం కొనుగోలు వేగం తగ్గింది. ఇప్పటివరకు 17 సెంటర్లలో 662 రైతుల నుండి సుమారు లక్ష బస్తాల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు ప్రత్యేక లారీల ద్వారా తరలించారు. రాజపేట మణికంఠ వారాబాయిల్డ్ రైస్ మిల్ ఒకటే మంజూరి ఉండడంతో దిగుమతి జాప్యం కారణంగా మరో రెండు రైస్ మిల్లులు ఆలేరు మల్లికార్జున, రాయగిరి శివ రైస్ మిల్ లకు కూడా ధాన్యం తరలించే అనుమతి లభించింది. దీంతో మూడు మిల్లులకు రాజపేట మండలం నుండి రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు వేగంగా పంపిస్తున్నారు. గతంలో 2 లక్షలకు పైగా ధాన్యం బస్తాలు ఐకెపి కేంద్రాల ద్వారా సేకరించగా ఈసారి 3 లక్షలకు చేరుకొని ఉన్నట్లు పరిస్థితులు అర్థమవుతున్నాయి. పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో పిఎసిఎస్ సెక్రటరీ సిల్వేరు శేఖర్ గౌడ్, ఇతర సిబ్బంది 17 కేంద్రాలలో రైతులకు అవసరమైన టెంట్లు, నీటి సదుపాయము, టేబుల్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ ఉన్నాయి. వర్షాలు కురుస్తున్నప్పటికీ ధన్యం బస్తాలు ఏర్పాటుచేసిన విధానం వల్ల నష్టమేమీ జరగడంలేదని వారు చెబుతున్నారు. ఐకెపి కేంద్రాలను తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత ఇతర అధికారులు ఆకస్మిక సందర్శనలు చేసి అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వడంతో ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు జరగడం లేదు.

# బిల్లులు వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలి : అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి



*రాజాపేట, మే 6 ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల విక్రయిస్తున్న ధాన్యం బిల్లులు వెంటనే మంజూరి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. మంగళవారం రాజాపేట మండలంలోని రేణిగుంట బేగంపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించారు తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, సెక్రెటరీ సిల్వేరు శేఖర్ గౌడ్ ల ద్వారా వివరాలు అడిగి తెలుసుకుని నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ట్రక్ షీట్లు వెంటనే అందించాలని బిల్లులు త్వరగా మంజూరి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తాగునీటి వసతి ఏర్పాటు చేసి గుడారాలు తప్పకుండా కేంద్రాల వద్ద ఉంచాలని తెలిపారు. రాయగిరి శివ రైస్ మిల్ యాజమాన్యం ట్రాక్టర్ల ధాన్యం తీసుకోవడంలేదని అడిషనల్ కలెక్టర్ దృష్టికి రాగా వెంటనే ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, ఆర్ఐలు రమేష్, నర్సింలు, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామిరెడ్డి, బోళ్ల మురళీధర్ రెడ్డి, పోసుకొండ కిష్టయ్య, బూర్గు నర్సిరెడ్డి, సీఈవో సిల్వర్ శేఖర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.